


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

కరప్షన్ కోసం క్రైమ్ చేయడం - క్రైమ్ నుండి తప్పించుకోవడానికి అధికారం. లక్షల కోట్ల నడమంత్రపు సిరితో, 151 సీట్ల తిరుగులేని అధికారంతో బరితెగింపు. రాబందుల్లా స్వైరవిహారం. ప్రశ్నించిన పౌరులు, మీడియా, వ్యవస్థలపై, ప్రతిపక్షాలపై ముప్పేట దాడి, అక్రమ కేసులు, అరెస్టులు, హత్యలు. నీలి మీడియా, కూలిమీడియా అండతో అబద్ధాల కాలుష్యం విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



మద్యం కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ 27కి వాయిదా 3

ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా 2

జగన్‌పై సీఐడీకి ఫిర్యాదు
తమను మోసం చేశారన్న మేదర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు 2


## ఏపీలో ఆర్థిక అవకతవకలు

# సీఎం జగన్‌కు హైకోర్టు నోటీసులు



### పథకాల్లో అవినీతి, అక్రమాలపై సీబీఐ విచారణ కోరుతూ రఘురామ వ్యాజ్యం

### సీఎం, మంత్రులు, అధికారులు సహా 41 మందికి నోటీసులు జారీ చేయాలన్న హైకోర్టు

### విచారణ డిసెంబర్ 14కు వాయిదా

అమరావతి: ఏపీలో భారీ స్థాయిలో ఆర్థిక అవకతవకలు జరిగాయని, ప్రభుత్వ పథకాల మాటున భారీ అవినీతి చోటుచేసుకుంటోందని, దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించాలని నరసాపురం వైసీపీ ఎంపీ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) పై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. పెద్ద ఎత్తున ప్రజాధనం దోచుకుంటున్నారని అనేక అంశాల్లో స్కాములు చోటు చేసుకుంటున్నాయని రఘురామ దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సహా పలువురు మంత్రులు, అధికారులు మొత్తం 41 మంది ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 14కు వాయిదా వేసింది. అయితే ఈ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ప్రభుత్వ తరపున అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ సుబ్రహ్మణ్యం వాదించారు. ప్రజా ప్రయోజనం లేకుండా, వ్యక్తిగత ప్రయోజనాలతో పిటిషన్ వేశారన్నారు. కానీ విచారణ అర్హత ఉందని రఘురామ తరపు లాయర్ మురళీధర్ రావు వాదించారు. పిటిషన్ దాఖలు చేయగానే ప్రభుత్వం కొన్ని రికార్డులను ధ్వంసం చేసిందని రఘురామ కృష్ణరాజు తరపు లాయర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

- మిగతా 2లో..

# చంద్రబాబుపై కేసు జగనాసుర కుట్ర

### ప్రివిలేజ్ ఫీజు రద్దు ఫైలుపై ఆయన సంతకం చేయలేదు: నారా లోకేష్

- చంద్రబాబు ఎక్సైజ్ శాఖ చూడలేదు
- ప్రభుత్వం చేసేవన్నీ తప్పుడు ఆరోపణలే

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబుపై ఏపీ సీఐడీ నమోదు చేసిన మద్యం కేసుపై ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. చంద్రబాబుపై జగన్ రెడ్డి తప్పుడు మద్యం కేసు పెట్టారని మండిపడ్డారు. మద్యం షాపులకు ప్రివిలేజ్ ఫీజు రద్దు చేసే ఫైలు చంద్రబాబు వద్దకు రాలేదని లోకేష్ స్పష్టం చేశారు. చంద్రబాబు ఎక్సైజ్ శాఖ చూడలేదు... ఆ ఫైలుపై సంతకం చేయలేదు అని వెల్లడించారు. జగనాసుర కుట్రలో భాగంగానే చంద్రబాబును ఏ3గా చేర్చారని ఆరోపించారు. చంద్రబాబును ఇబ్బంది పెట్టాలనే వరుస కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం కేసులో ప్రభుత్వం చేసేవన్నీ తప్పుడు ఆరోపణలేనని పేర్కొన్నారు.




న్యాయమూర్తులపై ఇంత బరితెగింపు విమర్శలా? 3
జగన్‌రెడ్డి పాలనలోనే చూస్తున్నాం: బొండా

4 బీసీ కులగణన పేరిట జగన్‌రెడ్డి ప్రభుత్వం మరో భారీ మోసం: కొల్లు

ఎన్నికల వేళ మహిళల ఓట్ల కోసం మొక్కుబడి పెళ్లి కానుకలు: సుజాత 6


# చంద్రబాబు బెయిల్‌పై ఎందుకంత అక్కసు?



## హైకోర్టు తీర్పు అప్రజాస్వామికం అనే బరితెగింపా?



స్కిల్ కేసులో రాష్ట్ర హైకోర్టు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకు ఈనెల 20వ తేదీన రెగ్యులర్ బెయిల్ ఇచ్చినప్పటి నుంచి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వివేకరహితంగా హద్దు అదుపులేకు ండా మాట్లాడుతోంది. ఈవైఖరి ఎక్కడదాకా పోయిందంటే రాష్ట్ర అద నపు అడ్వకేట్‌జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఆతీర్పు'అప్రజాస్వామి కం' అనే వరకు...ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి 'సదురు తీర్పునిచ్చిన న్యాయమూర్తి పరిధిదాటాడు' అనే వరకు.ఎందుకీ అక్క సు? ఎందుకీ బరితెగింపు? ఈకేసులో చంద్రబాబుకు బెయిల్ మం జూరు చేస్తూ హైకోర్టు న్యాయమూర్తి తల్లాప్రగడ మల్లిఖార్జునరావు ఇచ్చిన సుదీర్ఘ తీర్పు బెయిల్ మంజూరు విషయంలో సరికొత్త ప్రమా ణాలు నెలకొల్పిందని పలువురు న్యాయ కోవిదుల అభిప్రాయం వెలిబుచ్చారు. అదెలాగో వారు వివరించిన విషయాలు సంక్షిప్తంగా తెలుసుకుందాం.

బెయిల్ మంజూరు విషయంలో వివిధ కోర్టులు ఇచ్చిన తీర్పులు కొంతమేరకు వివాదాస్పదమైన సంగతి వాస్తవమే. బెయిల్ రావాలి, వస్తుంది అని ప్రజలు భావించిన కేసుల్లో రాకపోవడం, రాదు అని భావించిన సంధర్బాల్లో రావటం కొంత గందరగోళానికి దారి తీసింది. బెయిల్ ఇవ్వటం, ఇవ్వకపోవడం అనేది సదురు న్యాయమూర్తి విచక్షణాధి కారంలోకి వస్తుందనేది న్యాయ సూత్రం. అయితే..అట్టి విచక్షణాధికారాన్ని వినియోగించడానికి అనుసరించాల్సిన నిర్ధిష్ట సూత్రాలేవీ ఇంతవరకు స్పష్టంగా క్రోడీకరించబడలేదు.

- మిగతా 2లో..

చైతన్యరథం

### ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై

## విచారణ నేటికి వాయిదా

అమరావతి: ఇన్నర్‌రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్ ) కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టు విచారణ చేపట్టింది. ఆయన తరపు న్యాయ వాదులు వాదనలు వినిపించారు. అనంతరం విచారణను శుక్రవారాని(24వ తేదీ) కి హైకోర్టు వాయిదా వేసింది. సీఐడీ తరపు న్యాయవాది శుక్రవారం వాదనలు వినిపించనున్నారు. ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు.

## మోదీపై అనుచిత వ్యాఖ్యలు

## రాహుల్‌కు ఈసీ నోటీసులు

ఢిల్లీ: ఎన్నికల సభలో ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) గురువారం నోటీసులు జారీ చేసింది. 24వ తేదీ (శుక్రవారం) సాయంత్రం 6 గంటలలోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. రాజకీయ ప్రత్యర్థులపై అవాస్తవ, నిరాధార ఆరోపణలు చేయడాన్ని ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిషేధించిందని రాహుల్ దాన్ని ఉల్లంఘించారని నోటీసులో ఎత్తి చూపింది.

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం జరిగిన ప్రపంచకప్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. దీంతో భారత జట్టు సహా అభిమానులు, పలువురు ప్రముఖులు ఆవేదనకు గురయ్యారు. ఈ మ్యాచ్ వీక్షించడానికి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జట్టు ఓటమిపై రాహుల్ రాజస్థాన్‌లోని ఎన్నికల ర్యాలీలో స్పందిస్తూ.. ప్రపంచ కప్ చేజారడానికి కారణం మోదీనే అంటూ పరోక్షంగా వ్యాఖ్యా నించారు. భారత జట్టు బాగా ఆడి ప్రపంచ కప్ గెలిచేది.. కానీ చెడు శకునం(పనౌతీ) రావడంతో మ్యాచ్ ఓడిపోయాం అంటూ మోదీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడ్డారు. రాహుల్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ అధికారులకు బీజేపీ ఫిర్యాదు చేసింది. స్పందించిన ఈసీ.. రాహుల్ వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

## జగన్‌పై సీఐడీకి ఫిర్యాదు

### తమను మోసం చేశారన్న మేదర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

అమరావతి: మేదర కులస్థులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్‌పై ఆ సామాజిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరసింహారావు సీఐడీకి ఫిర్యాదు చేశారు. ప్రతిపక్ష నేత హోదాలో జగన్ తమకు హామీ ఇచ్చి... సీఎం అయ్యాక అసలు పట్టించుకోలేదని నరసింహారావు ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరోసారి తమను మోసం చేసేందుకు ప్రయత్ని స్తున్నారని చెప్పారు. 2019లో ఏలూరులో నిర్వహించిన బీసీ గర్జన సభలో మేదర కులస్థులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని జగన్ నమ్మించి... గెలిచిన తర్వాత ఆ హామీని మరిచిపోయారని ఆరోపిం చారు. జగన్ సీఎం అయిన తర్వాత అనేక పర్యాయాలు ఆయనను కలిసి వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. జగన్ వైఖరిని నిరసిస్తూ... ఆయనపై, 150 మంది ఎమ్మెల్యేలు, 26 మంది ఎంపీలపై సీఐడీకి ఫిర్యాదు చేసినట్టు చెప్పారు.

## స్వలింగ సంపర్కుల వివాహాల తీర్పుపై సమీక్ష

### ఈనెల 28న విచారణ

ఢిల్లీ: స్వలింగ సంపర్కుల వివాహాలు చట్టబద్ధం కాదంటూ సుప్రీంకోర్టు గత నెల 17వ తేదీన ఇచ్చిన తీర్పును సమీక్ష చేయాలని కోరుతూ రివ్యూ పిటీషన్ దాఖలైంది. ఈ పిటీషన్‌పై ఈనెల 28వ తేదీన ఓపెన్ కోర్ట్ విచారణ జరుపుతామని చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ తెలిపారు. లాయర్ ఉత్కర్ష్ సక్సెనా, అనన్య కోటీ కలిసి ఈ రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేశారు.

పెళ్లి అనే ముఖ్యమైన బంధంలో సమానత్వం అనేది ఉండాలని వీరు పిటీషన్‌లో పేర్కొన్నారు. తాము పెళ్లి కోరుకుంటోంది కేవలం న్యాయపరమైన హక్కుల కోసం మాత్రమే కాదని, సమాజంలో అందరికీ మాదిరికి తమకీ సమాన హక్కులు ఉండాలని వారు కోరారు. అయితే గతంలో ఐదుగురు జడ్జీలతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును సమీక్షించేందుకు సుప్రీంకోర్ట్ అంగీకరించి ఈనెల 28వ తేదీన విచారణ చేపడతామని తెలిపింది.

# ఏపీలో ఆర్థిక అవకతవకలు

# సీఎం జగన్‌కు హైకోర్టు నోటీసులు

*(మొదటి పేజీ తరువాయి)*

పిటిషన్‌పై విచారణ చేపడతామని హైకోర్టు చెప్పింది. పిల్‌లో ప్రతి వాదులుగా వున్న అందరికీ నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణ డిసెంబర్ 14కు వాయిదా వేసింది.

జగన్‌రెడ్డికి ఇటీవలి కాలంలో కోర్టుల నుంచి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. జగన్ కేసుల విచారణ వేగంగా జరపాలని సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో దాఖలైన పిటిషన్లకు సంబంధించి ఆయనకు ఇటీవల నోటీసులు జారీ ఆయిన విషయం తెలిసిందే. జగన్ అక్రమాస్తు కేసుల్లో జాప్యంపై వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల మొదటి వారంలో జగన్‌కు, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అదే విధంగా ఏపీ సీఎం జగన్ అక్రమాస్తులపై త్వరగా విచారణ జరపాలని మాజీ ఎంపీ హరిరామ జోగయ్య తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేయగా, ఈ నెల రెండో వారంలో జగన్‌కు నోటీసులు ఇచ్చింది.

ఆ వెంటనే చట్టసభల సభ్యులపై ఉన్న క్రిమినల్ కేసుల విచారణ వేగవంతం చేయటంపై ఈ నెల 9వ తేదీన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అటువంటి కేసులను సమర్ధవంతంగా పర్యవేక్షించడానికి చర్యలు తీసుకునే బాధ్యతను హైకోర్టులకు అప్పగించింది. ఇందుకోసం ప్రత్యేక బెంచ్‌లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించింది. అవసరమైతే దిగువ కోర్టులు, ప్రత్యేక కోర్టుల నుంచి నివేదికలు సుమోటోగా తెప్పించుకోవాలని హైకోర్టులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ట్రయల్ కోర్టులు అత్యవసరమైతే తప్ప ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసుల విచారణలు వాయిదా వేయకూడదని ఆదేశాల్లో పేర్కొంది. ఇప్పుడు తాజాగా ఏపీలో జరుగుతున్న ఆర్థిక అక్రమాలపై ఎంపీ రఘురామ దాఖలు చేసిన వ్యాజ్యంపై ముఖ్యమంత్రి జగన్, మంత్రులు, అధికారులు సహా 41 మందికి నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే జగన్ కు అన్ని వైపుల నుంచీ ముంచుకొస్తున్నట్లుగానే కనిపిస్తోంది.

# చంద్రబాబు బెయిల్‌పై ఎందుకంత అక్కసు?

## హైకోర్టు తీర్పు అప్రజాస్వామికం అనే బరితెగింపా?

*(మొదటి పేజీ తరువాయి)*

సుప్రీంకోర్టు కూడా బెయిల్ ఇవ్వడం, తిరస్కరించడం సదరు న్యాయమూర్తి విచక్షణను బట్టి ఉంటుందని, అట్టి అధికారాన్ని వివేకంతో ఉపయోగించుకోవాలని మాత్రమే పలు సందర్భాల్లో పేర్కొంది. చంద్రబాబు బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంలో చంద్రబాబు తరపున వాదించిన సీనియర్ న్యాయవాదులు ఉదహరించిన సుప్రీంకోర్టు తీర్పులోనే ఈ విషయం వెల్లడైంది. కళ్యాణ్ చంద్రశేఖర్ కేసులో సుప్రీంకోర్ట్ ఇచ్చిన మార్గదర్శకం:

"బెయిల్ మంజూరులో న్యాయస్థానం తన విచక్షణాధికారిన్ని కేవలం యధాలాపంగా కాకుండా న్యాయబద్దంగా వినియోగించాలి. బెయిలిచ్చే తరుణంలో సాక్ష్యులకు సంబంధించి లోతైన పరిశీలిన, కేసు బలాబాలాలపై సుదీర్ఘ వివరణ ఇవ్వనసరం లేకపోయినా...బెయిల్ మంజూరు చేస్తూ న్యాయస్థానం ఇచ్చే ఆదేశాల్లో అది ఎందుకిస్తున్నారో వివరించాలి. అలా చేయకపోతే యధాలాపంగా, ఆకారణంగా బెయిల్ ఇచ్చినట్లవుతుంది. బెయిల్ మంజూరు చేసేటప్పుడు ఆరోపణల తీరు, శిక్షార్హత మరియు సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకోవాలి. నిందితుడు సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశాన్ని పరిశీలించాలి. ప్రాధమికంగా నిందితునిపై చేయబడిన ఆరోపణలతో న్యాయస్థానం అంగీకరిస్తుందా, లేదా నిర్ణయించుకోవాలి"

సిఐడి తరుపున వాదించిన ఏఏజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి బీహార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నమోదైన కేసులో సుప్రీంకోర్టు తీర్పును ఉదాహరించారు. ఆ కేసులో సుప్రీంకోర్ట్ వెలిబుచ్చిన అభిప్రాయం:

"నిందితుని బెయిల్ మంజూరు విషయంలో నిర్దిష్టమైన ఏకసూత్ర విధానమేదీ లేదు. అది ఆయా కేసులకు సంబంధించిన వాస్తవాలు, పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. నేరాలను అరిక్టట్టడానికి ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టడం చట్టబద్దమే, అయితే ప్రతి పౌరునికి రాజ్యాంగం అధికరణ 21 ప్రకారం లభించిన 'వ్యక్తిగత స్వేచ్ఛ' కూడా అత్యంత ప్రాధాన్యమైనదే. సిఆర్‌పిసిసి సెక్షన్ 439 ప్రకారం ఒక వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించే తరుణంలో సరైన పద్ధతులు పాటించాల్సిన అవసరాన్ని న్యాయస్థానాలు రక్షించాలి. బెయిల్ అనేది రూలు, జైలు అనేది అరుదు అనే న్యాయసూత్రాన్ని అనుసరిస్తూ బెయిల్‌పై నిర్ణయం తీసుకునే సమయంలో ఇరు పక్షాల వాదనలను సరిగా తూకం వేయాలి"

సిబిఐకి వ్యతిరేకంగా మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం దాఖలు చేసిన కేసులో తీర్పు నిస్తూ సుప్రీంకోర్టు... న్యాయస్థానాలు తమ విచక్షణాధికారాన్ని ఏకపక్షంగా కాక వివేకంతో వినియోగించాలి. కొంతమంది సహ నిందితులు దేశం విడిచి వెళ్లారన్న కారణంగా బెయిల్ తిరస్కరించలేము అని స్పష్టం చేసింది.

చంద్రబాబుకు స్కిల్ కేసులో ఈనెల 20న రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తి కూడా ఈ సూత్రాలను పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. తామేదో ముందుగానే నిర్ణయించుకుని, పక్షపాతంతో నిర్ణయం తీసుకున్నా మన్న అపోహ కలగకూడదంటూ ఇరుపక్షాల వాదనలను సమీక్షించి రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడానికి 25 కారణాలను వివరించారు. అవన్నీ కూడా స్కిల్ కేసులో సిఐడి చేసిన ఆరోపణలు, వాటికి మద్దతుగా అందజేసిన సాక్ష్యాలు, సిఐడి విచారణ తీరు, కొన్ని అసంబద్ధతులు, విచారణలో జాప్యం, కేసు నమోదై చంద్రబాబు అరెస్ట్‌కు నడుమ గడిచిన 22 నెలల సుదీర్ఘకాలంలో విచారణలో ఆయన ఎట్టి జోక్యం చేసుకోని వాస్తవం, ఇటప్పిటి దాకా 140 మంది సాక్షుల సుదీర్ఘ విచారణ, జడ్‌ప్లస్ రక్షణలో ఉన్న చంద్రబాబు దేశం విడిచి పోయే అవకాశ రాహిత్యం, సుప్రీంకోర్ట్ అభిప్రాయాలు, వ్యక్తులకు సంబంధించిన రాజ్యాంగ హక్కులు మొదలగువాటికి సంబంధించినవి. ఒక నిందితుడు నిర్భందంలో ఉన్నప్పటికంటే స్వేచ్ఛగా ఉంటేనే తన వాదనను బలంగా వినిపించుకోగలడు అని చంద్రబాబు చేసిన వాదన ఎంతో న్యాయబద్దంగా ఉన్నందున దానిని న్యాయమూర్తి పరిగణనలోకి తీసుకున్నట్లు వెల్లడవుతోంది.

తమ తీర్పు ఎటువంటి అపోహలు, అనుమానాలకు దారి తీయకూడదన్న ఆలోచన న్యాయమూర్తి ఆచ్చిన తీర్పు వివరణాత్మకంగా, సుదీర్ఘంగా ఉండటానికి ప్రధాన కారణమని న్యాయనిపుణుల అభిప్రాయం. దీనికి జగన్ బృందం అభ్యంతరరం తెలపడం విడ్డూరంగా ఉంది.

### వ్యత్యాసం

హైకోర్టులో చంద్రబాబు దాఖలు చేసిన 17ఏ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఆ తీర్పులో చంద్రబాబుపై సిఐడి చేసిన నేరారోపనణలు ఆయన అధికార బాధ్యతల నిర్వహణకు సంబంధించినవి కావు కానుక చంద్రబాబుకు 17ఏ వర్తింపదని న్యాయస్థానం పేర్కొంది. వెరశి సిఐడి స్కిల్ కేసులో ఆరోపించిన నేరాలకు చంద్రబాబు పాల్పడినట్లు సూచించింది. అయినా...చంద్రబాబు, తేదేపా నాయకులు, శ్రేణులు ఎటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదు. ఎంతో హుందాగా వ్యవహరించి...హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్ట్‌ను ఆశ్రయించారు. 17ఏ వర్తింపుపై త్వరలో తీర్పు రానున్నది. ఇది చంద్రబాబు, జగన్‌రెడ్డి శిబిరాల మానసికతల్లో వ్యత్యాసం. చట్టాలను, న్యాయస్థానాలను గౌరవించేదొకరు..అవహేళన చేసేది మరోకరు... ప్రజలు దీన్ని నిశితంగా గమనిస్తున్నారు.

### ఎందుకీ అక్కసు?

చంద్రబాబు జైల్లో ఉన్నా, బయట ఉన్నా ఒకటే అని సర్వవిద్యా పారంగతడు, సకల శాఖా మంత్రి, జగన్‌రెడ్డి సలహాదారు సజ్జల ఇటీవల వ్యాఖ్యానించారు. మరి ఆయనకు రెగ్యులర్ బెయిల్ రావటంపై ఎందుకీ అక్కసు, బరితెగింపు, కలవరం? కారణం సుస్పష్టం. త్వరలో రానున్న ఎన్నికల వరకు చంద్రబాబు ప్రజల మధ్య ఉంటే తమ పప్పులు ఉడకవు కనుక. జగన్ పాలన పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతరిఏకత నెలకొన్నందున ఎన్నికల్లో ఓటమి తథ్యం కనుక ఎన్ని అరాచకాలకయినా పాల్పడి గెలవాల్సిన దుస్థితి ఏర్పడింది కనుక. అందుకు చంద్రబాబు పెద్ద అడ్డంకి కనుక.

తమ దీర్ఘకాలిక దర్నీతి ప్రణాళికలో భాగంగా చంద్రబాబుపై వరుస అసత్య, అక్రమ కేసులతో ఆయన్ను బయట తిరగనీయకుండా చేయడం జగన్‌రెడ్డి ఏకసూత్ర కుట్ర. చంద్రబాబుకు బెయిల్ ఎట్టి పరిస్థితుల్లో రాకుండా చేయాలన్న తమ కుట్ర విఫలం చెందడంతో జగన్ మూకలు న్యాయస్థానాన్ని లక్ష్యం చేసుకొని బరితెగింపుకు పాల్పడటంపై న్యాయనిపుణులు ఆగ్రహాన్ని, ఆందోళనలను వెలిబుచ్చుతున్నారు. ఆలస్యమైనా అంతిమంగా న్యాయమే గెలుస్తుందని జగన్‌రెడ్డి ఇప్పటికైనా గ్రహించాలి.

అక్రమార్జనల కేసుల్లో కేంద్ర విచారణ సంస్థ సిబిఐ 11 ఛార్జిషీట్లు దాఖలు చేసినా 10 సంవత్సరాలకు పైగా బెయిల్‌పై ఉంటూ..5 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉంటున్న జగన్‌రెడ్డిని భయం అవహించింది. చంద్రబాబు బయటకు రావడంతో తాను లోపలికి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని వణుకుతున్నారయన.

గవర్నర్ అనుమతి లేకుండా తమపై కేసులు పెట్టడాన్ని ప్రశ్నిస్తూ చంద్రబాబు సుప్రీంకోర్ట్‌లో దాఖలు చేసిన 17ఏ పిటిషిన్ పిటిషన్‌పై తీర్పు అతి త్వరలోన రానుంది. అది చంద్రబాబుకు అనుకూలంగా వస్తే ముఖ్యమంత్రి పరువు పూర్తిగా గంగలో కలుస్తుంది. అదే జరిగితే...జగన్ బృందం సుప్రీంకోర్ట్‌పైన కూడా ఇదే విధంగా దాడి చేస్తారా? ఏం జరుగుతుందో కొద్ది కాలం పాటు వేచి చూద్దాం.

న్యాయస్థానాలపై దాడులు చేయడం పోగాలం దాపురించిన వారు చేసే పని. తమ చేష్టలతో అట్టి పోగాలము దాపురించిందని జగన్ బృందం చెప్పకనే చెబుతోంది. అక్కసులు, బరితెగింపులు అక్కరకు రావన్న వాస్తవాన్ని జగన్ బృందం ఇప్పటికైనా గ్రహించాలి.

# న్యాయమూర్తులపై ఇంత బరితెగింపు విమర్శలా?

## జగన్‌రెడ్డి పాలనలోనే చూస్తున్నాం: బొండా



- పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అడిషనల్ అడ్వకేట్ జనరలా, జగన్ ఇంట్లో పాలేరా
- సీఐడీ చీఫ్ సంజయ్, సుధాకర్ రెడ్డి ప్రజల సొమ్ము జీతంగా తీసుకుంటున్నారా.. జగన్ రెడ్డి జేబులో డబ్బు తీసుకుంటున్నారా?
- 16 నెలలు జైల్లో ఉన్న ఆర్థిక నేరస్తుడు న్యాయమూర్తులపై ఫిర్యాదు చేసేస్థాయికి రావడం వ్యవస్థల దుర్వినియోగానికి పరాకాష్ట
- చంద్రబాబు అవినీతి చేస్తే... తెలుగుదేశానికి ఇతర ఖాతాల నుంచి డబ్బులొస్తే 4 ఏళ్ల 8 నెలలుగా కోర్టుల్లో ఎందుకు నిరూపించలేకపోయారు?
- వేలకోట్ల అవినీతి జరిగిందని బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడటం తప్ప, వెయ్యిపైసల అవినీతిని అయినా న్యాయస్థానాల్లో ఆధారాలతో నిరూపించారా?
- న్యాయమూర్తుల ముందు బిక్కముఖాలు వేసి, సిగ్గులేకుండా మీడియా, సాక్షి పత్రిక, ఛానెళ్ల ముందు నోటికొచ్చినట్లు మాట్లాడతారా?

అమరావతి:గౌరవప్రదమైన న్యాయవ్యవస్థ...న్యాయమూర్తులపై ఇంత దుర్మార్గంగా మాట్లాడటం దేశంలోనే తొలిసారిగా జగన్‌రెడ్డి పాలనలోనే చూస్తున్నామని టీడీపీ పొలిట్‌బ్యూరోసభ్యుడు బొండా ఉమామహేశ్వర రావు విమర్శించారు.సీఐడీ చీఫ్ సంజయ్, ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ప్రజలసొమ్ము జీతంగా తీసుకుంటూ, జగన్‌రెడ్డికి ఊడిగంచేస్తూ వ్యవస్థల్ని, పాలనా ప్రమాణాల్ని దిగజారుస్తున్నారన్నారు. చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం మోపిన తప్పుడుకేసులకు సంబంధించి న్యాయస్థానాల్లో ఆధారాలు చూపించలేక.. బిక్కముఖం వేసిన ప్రబుద్ధులు సిగ్గులేకుండా మీడియాతో నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఆదేశాలతో ప్రతిపక్షనేతలపైనా,ప్రశ్నించేవారిపైనా తప్పుడు కేసులు పెడుతున్న సీఐడీ చీఫ్ సంజయ్, ప్రభుత్వం తరుపున న్యాయస్థానాల్లో వాదించే సుధాకర్ రెడ్డి లాంటి న్యాయవాదులు బరితెగించి మాట్లాడుతున్నారు. ప్రజల సొమ్ముని జీతంగా తీసుకుంటున్నాం.. బాధ్యతతో వ్యవహరించాలనే కనీసం ఇంగితజ్ఞానం విస్మరించి, న్యాయస్థానాల్ని... న్యాయమూర్తుల్ని తప్పు పడుతున్నారు. సంజయ్... పొన్నవోలు లాంటి వారు పరిధిదాటి మాట్లాడటం అనేది జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకే చూస్తున్నాం. తాడేపల్లి ఆదేశాలు.. కట్టుకథలతో సీఐడీ చీఫ్ సంజయ్ ప్రతిపక్షనేతలపై తప్పుడు కేసులు పెడితే, ఆ కేసుల వాదనకోసం పొన్నవోలు నిర్దేశకత్వంలో ఢిల్లీ నుంచి వేలకోట్లు ఇచ్చి మరీ లాయర్లను పిలిపించి న్యాయస్థానాల్లో అడ్డంగా వాదనలు వినిపిస్తున్నాడు.సంజయ్...సుధాకర్‌రెడ్డి ప్రజల సొమ్ము జీతంగా తీసుకుంటున్నారా... జగన్‌రెడ్డి జేబులోని డబ్బు తీసుకుంటున్నారా అని బొండా ప్రశ్నించారు.

చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ ఇచ్చిందన్న కడుపుమంటతోనే పొన్నవోలు ఢిల్లీలో మీడియా సాక్షిగా న్యాయవ్యవస్థపై విషం కక్కాడు

చంద్రబాబుపై తొలుత స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లో అవినీతి అని సీఐడీ తప్పుడు కేసు పెట్టి అన్యాయంగా జైలుకు పంపంది. ఆ కేసుకు సంబంధించిన వాదనల బాధ్యతను పొన్నవోలు తన భుజాలపై వేసుకున్నాడు. మొత్తంగా రూ.3వేల కోట్ల అవినీతి జరిగిందని ఈ ప్రభుత్వం అసత్య ప్రచారం చేసింది. చివరకు రోజురోజుకీ దిగజారి రూ.27కోట్ల సొమ్ము తెలుగుదేశం ఖాతాలకు వచ్చిందని పొన్నవోలు న్యాయస్థానాల్లో దిగజారి మాట్లాడాడు. టీడీపీకి వచ్చే ప్రతి పైసాకు ఆపార్టీ ఎప్పటికప్పుడు ఇన్ కంటాక్స్.. ఎలక్షన్ కమిషన్‌కు లెక్కలు చెబుతోంది. దాని సంగతి వదిలేస్తే చంద్రబాబుపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులో ఆయనతప్పుచేశాడని నిరూపించే ఎలాంటి ఆధారాలు చూపలేకపోయారంటూ హైకోర్టు ఇటీవలే ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. దాంతో కడుపు మంట ఎక్కువైన పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఢిల్లీలో మీడియా సాక్షిగా బెయిల్ ఇచ్చిన న్యాయమూర్తి సహా.. ఇతర న్యాయమూర్తుల్ని... రాష్ట్ర హైకోర్టును ఉద్దేశించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడాడు. సుధాకర్‌రెడ్డి ఏఏజీగా పనిచేస్తున్నాడా.. లేక జగన్‌రెడ్డి పాలేరుగా పనిచేస్తున్నాడా?అడిషనల్ అడ్వకేట్ జనరల్ స్థానంలో ఉండి న్యాయస్థానాల్ని గౌరవించకుండా.. న్యాయమూర్తుల్ని గౌరవించకుండా నోటికొచ్చినట్టు మాట్లాడితే సరిపోతుందా? జగన్‌రెడ్డిపై సుధాకర్‌రెడ్డికి అంత వల్లమాలిన ప్రేమాభిమానాలుంటే తాడేపల్లి ప్యాలెస్లో బాత్రూమ్‌లు కడగొచ్చు. అంతేగానీ న్యాయస్థానాల్ని దూషిస్తూ నోరుపారేసుకుంటే అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటాడు. చంద్రబాబు అవినీతి చేశాడు, తెలుగుదేశానికి ఇతర మార్గాల్లో నిధులు వచ్చాయని చెప్పిన జగన్ రెడ్డి.. సంజయ్.. సుధాకర్‌రెడ్డి ఒక్క ఆధారం కూడా ఎందుకు కోర్టుల్లో చూపలేకపోయారు? 4 ఏళ్ల 8 నెల్లల్లో ఒక్క సాక్ష్యం కూడా కనిపెట్టలేని అసమర్థులు, చేతగాని దద్దమ్మలు వీళ్లు అని బొండా తీవ్రస్థాయిలో విమర్శించారు.

### నాలుగున్నరేళ్లైనా జగన్‌రెడ్డి ఒక్క ఆధారం కూడా ప్రజలు, న్యాయస్థానాల ముందు ఉంచలేకపోయాడు

జగన్‌రెడ్డి భారీస్థాయిలో అవినీతికి పాల్పడ్డాడని రూ.43వేల కోట్లు కొట్టేశాడని సీబీఐ, ఈడీలు నిగ్గుతేల్చాయి. జగన్‌రెడ్డి.. అతని ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన స్కిల్ డెవలప్ మెంట్ కేసు తప్పుడు కేసు. అదే కాదు.. ఇప్పటివరకు పెట్టిన ఇసుక కేసు.. మద్యం కేసు... ఫైబర్ నెట్ కేసు.. ఇతరకేసులన్నీ తప్పుడు కేసులే. 2014–19మధ్య చంద్రబాబునాయుడు నీతిగా.. నిజాయితీగా సమర్థవంతంగా రాష్ట్రాన్ని పరిపాలించారు. అందుకే అధికారంలోకి వచ్చి జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్లు అయినా ఎక్కడా చిన్న తప్పు కూడా ఎత్తిచూపలేకపోయాడు. ఒక్క ఆధారం కూడా ప్రజలు, న్యాయస్థానాల ముందు ఉంచలేకపోయాడు. అసలు తప్పుజరిగితే కదా.. కనిపెట్టడానికి అని బొండా వ్యాఖ్యానించారు.

### న్యాయవ్యవస్థని కూడా బ్లాక్ మెయిల్ చేసి గుప్పెట్లో పెట్టుకోవాలన్నదే జగన్ కుతంత్రం

ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తన స్థాయి మరిచి రాష్ట్ర హైకోర్టుని తప్పు పట్టాడు. చంద్రబాబుకు న్యాయస్థానం రెగ్యులర్ బెయిల్ మంజూరుచేస్తే, పొన్నవోలుకు.. జగన్‌రెడ్డికి ఎందుకంత కడుపుమంట? తప్పుడు కేసులు పెట్టినట్టే.. న్యాయస్థానాలిచ్చే తీర్పులను కూడా సుధాకర్ రెడ్డి... జగన్‌రెడ్డే నిర్ణయిస్తారా? వ్యవస్థల్ని మేనేజ్ చేసే జగన్ రెడ్డి అధికారమదంతో న్యాయమూర్తుల్ని... న్యాయ స్థానాల్ని తప్పుపడుతున్నాడు. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులపై, హైకోర్టులోని 5గురు జడ్జీలపై జగన్ రెడ్డి ఫిర్యాదు చేశాడు. 16నెలలు చంచల్ గూడ జైల్లో ఉన్న వ్యక్తి.. న్యాయమూర్తులపై ఫిర్యాదు చేసే స్థాయికి వచ్చాడంటే వ్యవస్థలు ఏ స్థాయిలో దిగజారాయో అందరూ అర్థం చేసుకోవాలి. భారతదేశ స్వాతంత్ర్య చరిత్రలో ఏ రోజూ కూడా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇంతగా దిగజారి.. హద్దులు దాటి ప్రవర్తించలేదు. అన్ని వ్యవస్థలనే న్యాయవ్యవస్థను కూడా బ్లాక్ మెయిల్ చేసి తనగుప్పెట్లో పెట్టుకోవాలన్నదే జగన్ కుతంత్రం అని బొండా దుయ్యబట్టారు

### చంద్రబాబు అవినీతి చేసినట్టు పొన్నవోలు న్యాయస్థానాల్లో ఎందుకు నిరూపించలేకపోయాడు?

చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరుచేస్తూ రాష్ట్రహైకోర్టు ఇచ్చిన తీర్పుని ఏఏజీ పొన్నవోలు ఏ విధంగా తప్పుపడతాడు? ఢిల్లీలో మీడియాతో మాట్లాడు తూ ఏ హోదాలో హైకోర్టు న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకుని మాట్లాడతాడు? తెలుగు దేశం పార్టీకి రహస్యఖాతాల నుంచి కోట్లరూపాయలు వస్తే.. చంద్రబాబు స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా అవినీతి చేసుంటే వాటికి సంబంధించిన ఆధారాలను న్యాయస్థానాల ముందు ఎందుకు ఉంచలేదో సుధాకర్ రెడ్డి చెప్పాలి.

వ్యక్తుల నుంచి.. డిజైన్ టెక్ సంస్థ నుంచి.. ఇతరత్రా మార్గాల్లో టీడీపీ ఖాతాల్లోకి డబ్బులు వస్తే.. వచ్చినట్టు నిరూపించే ఆధారాలను రాష్ట్ర హైకోర్టు ముందు ఉంచకుండా, మీడియాతో సుధాకర్ రెడ్డి నోటికొచ్చినట్టు ఎలా మాట్లాడాడో.. చంద్రబాబు దోషి అని ఎలా చెప్పాడో సమాధానం చెప్పాలి. ఇసుకపాలసీలో చంద్రబాబు తప్పుచేసుంటే.. మద్యం అమ్మకాల్లో అవినీతికి పాల్పడితే.. ఫైబర్ నెట్.. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడి ఉంటే పొన్నవోలు ఒక్క సాక్ష్యం కూడా ఎందుకు న్యాయస్థానంలో చూపలేకపోయాడు? నిందలేస్తూ తప్పించుకునే క్రమంలో అబద్ధాలను నిజాలని చెప్పి నమ్మించడానికి పొన్నవోలుకు.. జగన్‌రెడ్డికి... సజ్జలకు.. సంజయ్‌కు సిగ్గుశరం ఉన్నాయా? తెలుగుదేశం ఖాతాల్లోకి నిధులు వచ్చాయని నోటికొచ్చినట్టు వాగకుండా పొన్నవోలు మీడియాకు ఎందుకు ఆధారాలు చూపలేదని ప్రశ్నిస్తున్నాం. కేవలం తన రాజకీయ కక్ష సాధింపులకోసమే జగన్‌రెడ్డి తప్పుడు కేసులతో ప్రతిపక్షాలను అణచివేయడానికి.. ప్రజలసొమ్ముని దుర్వినియోగం చేస్తూ, పొన్నవోలు లాంటి అసమర్థుల్ని.. ఢిల్లీలో కొందరు న్యాయవాదుల్ని పెంచి పోషిస్తున్నాడని బొండా ఉమా స్పష్టంచేశారు.

---

## దోడ్డిదారిన విశాఖకు వెళ్లేందుకు మరో జీవో

### అధికారుల వసతి గుర్తింపుపై జీవో విడుదల

అమరావతి: విశాఖపట్నంలో అధికారుల వసతి ఏర్పాట్లు గుర్తింపునకు సంబంధించి ప్రభుత్వం మరో జీవోను విడుదల చేసింది. ఉత్తరాంధ్ర ప్రగతి, విభజన చట్టం పేరుతో దొడ్డిదారిన విశాఖకు వెళ్లేందుకు వైసీపీ సర్కారు మరో ప్రయత్నం చేసింది.

విశాఖలో మిలీనియం టవర్స్ ఏ, బీ లకు మరమ్మతులు చేసి సీనియర్ అధికారులు, ప్రజా ప్రతినిధులకు వసతి కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఏపీ సాధారణ పరిపాలనా శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తద్వారా మిలీనియం టవర్స్ లోని ఏ,బీ బ్లాకులలోని లక్షా 75వేల 516 చదరపు అడుగులను వినియోగించు కోవాలని ఉత్తర్వుల్లో వెల్లడించింది. మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులకు ఆయా శాఖల భవనాలకు చెందిన 2 లక్షల 27వేల 287 చదరపు అడుగుల స్థలాన్ని వినియోగించుకోవాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.

ఇప్పటి వరకూ 16 శాఖలకు సంబంధించి వసతిని గుర్తించినట్టు జీవోలో వివరాలు వెల్లడించారు. ఇంకా బీసీ వెల్ఫేర్, సివిల్ సప్లైస్, విద్యుత్, ఆర్థిక, సాధారణ పరిపాలనా శాఖలకు వసతి సమకూర్చాల్సి ఉందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీటితోపాటు గ్రామ వార్డు సచివాలయ శాఖ, ఉన్నత విద్య, హౌసింగ్, మౌలిక వసతులు, పెట్టుబడులు, కార్మిక శాఖ, న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమం, ప్లానింగ్, ప్రభుత్వ రంగ సంస్థలు, సాంఘిక సంక్షేమం, ఆర్టీజీలకు కూడా ఇంకా వసతి ఏర్పాట్లు పరిశీలనలో ఉన్నాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

---

## మద్యం కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ 27కి వాయిదా

అమరావతి: మద్యం కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ఏపీ హైకోర్టు ఈ నెల 27కి వాయిదా వేసింది. మద్యం కేసులో వాదనలు ముగిశాయి.ఏఈ రోజు సీఐడీ తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించగా, చంద్రబాబు తరపున రిప్లై వాదనలు పూర్తయ్యాయి. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది నాగ ముత్తు వాదనలువినిపించారు.

ప్రివిలేజ్ ఫీజు రద్దు చేయాలని ప్రతిపాదన ఎక్సైజ్ కమిషనర్ పంపారన్నారు. ఎక్సైజ్ కమిషనర్ ప్రతిపాదనను క్యాబినెట్ ఆమోదించింద న్నారు. ఫైల్‌పై అప్పటి రెవెన్యూ స్పెషల్ సీఎస్ సంతకాలు చేశారన్నారు. ప్రివిలేజ్ ఫీజు రద్దు చంద్రబాబు వ్యక్తిగత నిర్ణయం కాదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. సోమవారం లిఖిత పూర్వక వాదనలు సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

సోమవారం లిఖిత పూర్వకవాదనల అనంతరం హైకోర్టు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుం దనే దానిపై ఉత్కంఠనెలకొంది. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్‌పైన వాదనలు పూర్తయ్యాయి. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు విచారణను ఈనెల 27కు వాయిదా వేసింది.

---

## హైకోర్టు ఉత్తర్వులు బేఖాతర్.. కైలాసగిరిలో ఆగని తవ్వకాలు

విశాఖపట్నం:విశాఖ కైలాసగిరి కొండ దిగువన తవ్వకాల పై ఏపీ హైకోర్టు స్టేటస్ కో ఆదేశాలు జారీ చేసినప్పటికీ... కొండ తొలిచే పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వీఎంఆర్డీఏ తీరుపై జనసేన కార్పొరేటర్ మూర్తి మండిపడ్డారు. హైకోర్టు ఉత్తర్వులను అధికారులు బేఖాతరు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు బుధవారం స్టేటస్ కో ఆదేశాలివ్వగా.. అదేరోజు రాత్రి నుంచి పనులు మరింత ముమ్మర మయ్యాయి. జేసీబీతో మట్టిని తవ్వేస్తున్నారు. తెన్నేటి పార్క్... పార్కింగ్ కోసం కొండను తవ్వుతు న్నట్లు దాఖలైన పిటిషన్‌పై బుధవారం ఏపీ హై కోర్టు విచారణ జరిపిన సంగతి తెలిసిందే.



నిబంధ నలకు విరుద్ధంగా కొండను తవ్వి పార్క్ కోసం నిర్మాణం చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం అక్రమ నిర్మాణాలు చేపడుతోందని పిటిషనర్ తరపు న్యాయవాది కేవీఎన్ మూర్తి కోర్టుకు తెలిపారు. దీనిపై కౌంటరు దాఖలు చేయాలని విశాఖ మున్సిపల్ అధికారులకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. అప్పటి వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది.

చైతన్యరథం

# బీసీ కులగణన పేరిట జగన్‌రెడ్డి ప్రభుత్వం

# మరో భారీ మోసం: కొల్లు

- బీసీలను బ్లాక్ మెయిల్ చేయడానికి, వారిని శాశ్వతంగా తన బానిసల్ని చేసుకోవడానికే జగన్ రెడ్డి కులగణన పేరుతో కొత్తనాటకం మొదలెట్టాడు
- జగన్ రెడ్డి మెప్పుపొంది తన స్వప్రయోజనాలు నెరవేర్చుకోవడానికే ఆర్ కృష్ణయ్య వేషాలు
- బీసీలను టీడీపీకి దూరం చేసేందుకే ఆర్ కృష్ణయ్య కొత్త కుట్రలు
- జగన్ రెడ్డి దమనకాండకు, దుర్మార్గపు పాలనకు బీసీలు బలైనప్పుడు వేలాది బీసీ కుటుంబాలు రోడ్డునపడినప్పుడు కృష్ణయ్య ఎక్కడున్నాడు?
- జగన్ రెడ్డి తన జేబు సంస్థలతో తూతూమంత్రంగా కులగణన చేయాలని చూస్తున్నాడు
- బీసీల పథకాలు, ప్రయోజనాలకు గండి కొట్టి వారిని శాశ్వతంగా తన బ్లాక్ మెయిల్ రాజకీయాలకు వాడుకోవడానికే కులగణన డ్రామాలు
- కులగణన.. జనగణన పేరుతో ప్రజల వివరాలు సేకరించే అధికారం వాలంటీర్లకు, ముఖ్యమంత్రికి ఎవరిచ్చారు



అమరావతి: బీసీ కులగణన పేరిట జగన్‌రెడ్డి ప్రభుత్వం మరో భారీమోసానికి తెరలేపిందని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఎన్నికల్లో లబ్ధి పొందడానికే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను వంచిస్తూ తన పార్టీ పెయిడ్ ఆర్టిస్ట్ లతో సామాజిక సాధికార బస్సుయాత్రలు జగన్‌రెడ్డి నిర్వహిస్తున్నాడనిన్నారు. ఎలాగైనా మరలా అధికారంలోకి రావాలని ముఖ్యమంత్రి కుయుక్తులు పన్నుతుంటే, వైసీపీలోని బీసీ నేతలు, మంత్రులు నిస్సిగ్గుగా ఆయనకు వంతపాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ నేతలు చాలరన్నట్టు తెలంగాణలో ఉండే ఆర్ కృష్ణయ్య ఏపీలో ఒక బీసీ సంఘం నిర్వహిస్తూ, దాని ముసుగులో మొత్తం బీసీలను జగన్‌రెడ్డికి తాకట్టు పెట్టి రాజ్యసభ సభ్యుడిగా పదవి పొంది తన సొంత ప్రయోజనాల కోసం పాటు పడుతున్నాడని దుయ్యబట్టారు. సదరు నాయకుడు నేడు బీసీలను తెలుగుదేశానికి దూరం చేయడం కోసం కొత్త కుట్రలకు తెరలేపాడు. తెలంగాణ రాష్ట్రానికి తొలి బీసీ ముఖ్యమంత్రిగా ఆర్.కృష్ణయ్య పేరుని ప్రకటించింది తెలుగుదేశం పార్టీనే. బ్లాక్ మెయిల్ రాజకీయాలకే పరిమితమైన ఆర్.కృష్ణయ్య పద్ధతి మార్చుకొని బీసీలకు న్యాయం చేస్తాడని నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపిస్తే ఆయన ఏనాడూ తన వర్గాల కోసం గొంతెత్తింది లేదు. జగన్‌రెడ్డి, అతని ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తుంటే ఏనాడైనా బీసీల తరుపున ముఖ్యమంత్రిని కృష్ణయ్య ప్రశ్నించాడా? బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించినా, రాజ్యాంగపరంగా బీసీలకు దక్కాల్సిన స్థానిక సంస్థల పదవులు దక్కకుండా చేసినా, బీసీల రిజర్వేషన్లకు కోత పెట్టినా ఏనాడూ జగన్‌రెడ్డిని ఆర్ కృష్ణయ్య ఒక్కమాట అన్నది లేదు. ప్రజలు ఎన్నుకున్న బీసీ సర్పంచ్‌లు.. ఇతర ప్రజాప్రతినిధులు ప్రజల సంక్షేమానికి వెచ్చించాల్సిన నిధుల్ని జగన్‌రెడ్డి మింగేస్తుంటే కృష్ణయ్యకు కనిపించడం లేదా అని కొల్లు ప్రశ్నించారు.

**బీసీల భవిష్యత్‌ను కాలరాయడానికే జగన్‌రెడ్డి కులగణన పేరుతో కొత్తనాటకం**

బీసీలను బ్లాక్ మెయిల్ చేయడానికే జగన్‌రెడ్డి కొత్తగా కులగణన నాటకం మొదలెట్టాడు. బీసీలకు అసలు ఎలాంటి భవిష్యత్ లేకుండా చేయాలన్న దుష్ట ఆలోచనతోనే జగన్ కులగణనను తెరపైకి తెచ్చాడు. కులగణన.. జనగణన పేరుతో ప్రజల వివరాలు సేకరించే అధికారం వాలంటీర్లకు ఎవరిచ్చారు. కులగణన అనేది చట్టబద్ధంగా న్యాయప్రకారం జరగాలి. జాతీయ బీసీ కమిషన్ అనుమతితో.. రిటైర్డ్ జస్టిస్ నేతృత్వంలోని కమిటీ పర్యవేక్షణలో బాధ్యతగల ప్రభుత్వాధికారులు చేయాల్సిన కులగణనను ఎఫ్.ఓ.ఏ(ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ)లో భాగమైన రామ్ ఇన్ ఫో టెక్ సంస్థ ద్వారా చేయించడం ముమ్మాటికీ చట్ట విరుద్ధమే. జగన్‌రెడ్డి మొక్కుబడిగా చేపట్టబోతున్న కులగణన ముమ్మాటికీ బీసీలను వంచించడానికి చేస్తున్నదే. వాలంటీర్లు అడిగితే వేలిముద్రలు ఎందుకు వేయాలి? వారు అడిగితే ఓటీపీ వివరాలు ఎందుకు చెప్పాలి? వారికిచ్చే ప్రతి సమాచారం అంతిమంగా మనకే చేటు చేస్తుందని ప్రతి బీసీ కుటుంబం గుర్తించాలి. అభిప్రాయ సేకరణ పేరుతో నిర్వహిస్తున్న సభలు.. సమావేశాల్ని వైసీపీ కార్యక్రమాల్లా మార్చి బీసీలు నోరెత్తకుండా చేస్తున్నారు. కులగణనలోని లోటుపాట్లు..సాధ్యాసాధ్యాలపై ఎక్కడా బీసీలకు.. సంఘాల నేతలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు.వైసీపీలోని బీసీ నేతలు..పార్లమెంట్‌సభ్యులు నేరుగా కేంద్రప్రభుత్వాన్ని కలిసి జగన్ ప్రభుత్వం చేపట్టబోతున్న కులగణన దేనికోసమో..ఎందుకోసమో..ఎంత వరకు చట్టబద్ధమో తెలుసుకోవాలి. బీహార్లో ఏం జరిగిందో చూశాం.అక్కడి రాష్ట్రప్రభుత్వం ఇలానే కులగణన చేసినా అది ఎందుకు అమలుకు నోచుకోలేదో ఆలోచించండి.అధికారపార్టీలోని బీసీనేతలు.. మంత్రులు...పార్లమెంట్ సభ్యులతో పాటు మొత్తం ఎంపీలంతా ప్రధానిని కలిసి బీసీలకోసం, వారి సంక్షేమం కోసం కులగణన చేయాల్సిన అవసరముందని చెప్పి ఒప్పించండి. అది చేయకుండా కేవలం బీసీలను గుప్పెట్లో పెట్టుకొని ఆడించాలనో...వారిని బ్లాక్ మెయిల్ చేయాలనో..వారికి రావాల్సిన పథకాలు.. నిధులు రాకుండా చేయాలనో ఇలాంటి గణనలు చేపడితే వాటిని ఎట్టిపరిస్థితుల్లో ముందుకు సాగనివ్వబోమని కొల్లు తేల్చిచెప్పారు.

**పదవుల్లో బీసీలకు జగన్‌రెడ్డి తీవ్ర అన్యాయం చేసినప్పుడు కృష్ణయ్య ఎందుకు స్పందించలేదు?**

ప్రభుత్వ సలహాదారుల్లో,నామినేటెడ్ పోస్టుల్లో, విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్లుగా బీసీలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఏనాడూ జగన్‌రెడ్డిని కృష్ణయ్య ఎందుకు ప్రశ్నించలేకపోయాడు. బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలను ఉత్సవ విగ్రహాలుగా మార్చి, వారిపై అధికారాన్ని తనవర్గం వారికి కట్టబెట్టిన జగన్‌రెడ్డి నియంతృత్వ పోకడలు కృష్ణయ్యకు కనిపించడం లేదా? నామమాత్రంగా 56బీసీ కార్పొరేషన్లు పెట్టి, వాటికి ఛైర్మన్లు, డైరెక్టర్లుగా నియమించిన వారిని ఉత్త బొమ్మలుగా మార్చిన జగన్‌రెడ్డి అహంకారాన్ని బీసీల ప్రతినిధినని చెప్పుకునే కృష్ణయ్య ఏనాడూ ఎందుకు నిలదీయలేదని కొల్లు నిలదీశారు.

**కృష్ణయ్య లాగా బీసీల్ని రాజకీయాలకు.. స్వార్థానికి వాడుకునే ఆలోచన టీడీపీ బీసీ నేతలకు లేదు**

బాపట్ల జిల్లాలో బీసీ బాలుడు అమర్నాథ్ గౌడ్‌ను దారుణంగా పెట్రోల్‌పోసి తగలబెట్టి చంపినప్పుడు కృష్ణయ్యకు బీసీలు గుర్తురాలేదు. తెలుగుదేశంపార్టీకి మద్ధతుగా సైకిల్ యాత్ర చేస్తున్న బీసీ సోదరుల్ని పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గూండాలు దారుణంగా బట్టలువిప్పి అవమానిస్తే కృష్ణయ్యలో చలనం లేదు. నెల్లూరు జిల్లా కావలి వద్ద ఆర్టీసీ డ్రైవర్ని వైసీపీ నాయకుడు చావగొడితే మానవతా దృక్పథంతో కూడా కృష్ణయ్య స్పందించలేదు. ధర్మవరం వస్త్ర వ్యాపారులు తమకు రావాల్సిన బకాయిల కోసం విజయవాడకు వస్తే... వారికి డబ్బు ఇవ్వకుండా కొట్టి అవమానిస్తే దానిపై కృష్ణయ్య ఎందుకుస్పందించలేదు? జగన్ ప్రభుత్వంలో బీసీలపై నిత్యం రాష్ట్రంలో ఏదోఒకమూల ఏదో ఒక దారుణం జరుగుతూనే ఉన్నా బీసీల నాయకుడిని అని చెప్పుకునే కృష్ణయ్య ఎందుకు నోరెత్తడం లేదు? పార్టీలకతీతంగా పనిచేసే బీసీ నాయకులు.. టీడీపీలోని కీలక బీసీ నేతలపై జగన్‌రెడ్డి తప్పుడు కేసులు పెట్టి.. అన్యాయంగా జైలుకు పంపిననాడు కృష్ణయ్యకు బీసీలపై జరుగుతున్న దారుణాలు కనిపించలేదా? నాపై.. అచ్చెన్నాయుడిపై..యనమల రామకృష్ణుడు.. అయ్యన్నపాత్రుడిపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై కృష్ణయ్య ఏనాడూ ఎందుకు ముఖ్యమంత్రిని ప్రశ్నించలేదు? బీసీ మహిళలైన పంచుమర్తి అనురాధ.. ఆదిరెడ్డి భవానీ వంటి వారిని జగన్‌రెడ్డి.. అతని ఎమ్మెల్యేలు.. వైసీపీ నేతలు దారుణంగా అవమానించిన విషయం కృష్ణయ్యకు గుర్తులేదా?బీసీ నాయకులమైన మేం ఎప్పుడూ బీసీల పక్షానే నిలుస్తాం. కృష్ణయ్యలాగా పదవుల కోసం.. స్వప్రయోజనాలకోసం బీసీల్ని వాడుకొని రాజకీయంగా ఎదిగే దుర్బుద్ధి తమకు లేదని కొల్లు స్పష్టం చేశారు.

**రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై కృష్ణయ్య పార్లమెంట్లో ఏనాడూ నోరెత్తలేదు**

కేంద్రప్రభుత్వం నుంచి బీసీల సంక్షేమానికి రావాల్సిన నిధులు రాకపోయినా,వచ్చిన వాటిని సద్వినియోగం చేయకుండా దారి మళ్లిస్తున్నా రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కృష్ణయ్య ఏనాడూ ఎందుకు పార్లమెంట్లో బీసీలకు జరిగే అన్యాయంపై మాట్లాడలేదు?పాఠశాలల విలీనం పేరుతో బీసీ పిల్లలకు ప్రాథమిక విద్యను దూరం చేసిన జగన్‌రెడ్డి నిర్వాకం కృష్ణయ్యకు కనిపించడం లేదా?బీసీ విద్యార్థులు,యువత కోసం టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు..విదేశీవిద్య... స్టడీ సర్కిళ్లను జగన్‌రెడ్డి రద్దుచేయడంపై కృష్ణయ్య ఏం సమాధానం చెబుతాడు? బీసీలకు జగన్‌రెడ్డి ఇంత అన్యాయం చేస్తున్నా.. తప్పుడు కేసులతో వారిని వేధిస్తున్నా కృష్ణయ్య, వైసీపీలోని బీసీ నేతలు, బీసీ మంత్రులు, గ్రామ, మండలస్థాయి నేతలు ఏ ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా వైసీపీలో కొనసాగుతున్నారని ప్రశ్నిస్తున్నా. అధికారంలోకి వచ్చాక 70మందికి పైగా బీసీ నేతల్ని దారుణంగా చంపించిన జగన్‌రెడ్డి లాంటి బీసీ ద్రోహికి, బీసీల పథకాలు..వారి రాజకీయ పదవుల్ని దూరం చేసిన బీసీ వంచకుడికి వత్తాసు పలకడం అంటే బీసీలను దారుణంగా వంచించడమేనని వైసీపీలోని బీసీనేతలు.. బీసీ మంత్రులు గ్రహించాలని కొల్లు హితవు పలికారు.

**బస్సుయాత్ర నిర్వహణ, పర్యవేక్షణకు కూడా బీసీలు పనికిరారా?**

జగన్‌రెడ్డి..అతని ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడానికి..ఇతర కీలక పదవుల్లో కొనసాగడానికి బీసీలు పనికిరారా? సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహణను.. దాని పర్యవేక్షణ ఏర్పాట్లను ఏరికోరి తనవర్గం వారికి.. బీసీయేతర వర్గాలకు కట్టబెట్టిన జగన్‌రెడ్డి ఏ విధంగా బీసీలకు మేలు చేశాడో.. చేస్తున్నాడో అధికార పార్టీలోని బీసీ నేతలు, బీసీ మంత్రులు చెప్పాలి. బీసీల స్వాధీనంలో ఉన్న 14లక్షల ఎకరాల అసైన్డ్ భూముల్ని కొల్లగొట్టినా జగన్‌రెడ్డిని ప్రశ్నించలేని వైసీపీ బీసీ నాయకత్వం బీసీలకు అవసరమా అని కొల్లు ప్రశ్నించారు.

# ఏసీబీ అధికారుల కళ్లుగప్పి సబ్ రిజిస్ట్రార్ పరారీ

పుట్టపర్తి: అనిశా అధికారుల నుంచి సత్యసాయి జిల్లా బుక్కపట్నం సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు నాయక్ తప్పించుకున్నారు. బుధవారం లంచం తీసుకుంటూ శ్రీనివాసులతోపాటు,డాక్యుమెంట్ రైటర్ శ్రీహరి అనిశా అధికారులకు చిక్కారు. అర్ధరాత్రి వరకు వారిద్దర్నీ అనిశా అధికారులు విచారించారు. అనంతరం భోజన విరామ సమయంలో అనిశా అధికారుల కళ్లుగప్పి శ్రీనివాసుల నాయక్ పరారయ్యారు. అతడి కోసం అధికారులు గాలిస్తున్నారు. ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి తెలిపిన వివరాల ప్రకారం.. పుట్టపర్తి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన లింగాల సురేంద్రారెడ్డి తనసొంత ఆస్తిని మార్చిలో రిజిష్టర్ చేసుకున్నారు. అందుకుగాను అప్పట్లో రూ.30వేలు లంచం ఇచ్చారు. స్టాంపు డ్యూటీ తక్కువతో రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆడిట్లో గుర్తించారు. ప్రభుత్వానికి రూ.4 లక్షల మేర చెల్లించాల్సి వస్తుందని, రూ.లక్ష ఇస్తే దాన్ని మాఫీ చేస్తామని సబ్ రిజిస్ట్రార్ చెబుతున్నారని లింగాల సురేంద్రారెడ్డిపై డాక్యుమెంట్ రైటర్ శ్రీహరి ఒత్తిడి తెచ్చారు. దీనిపై చివరికి రూ.50వేలకు ఒప్పందం కుదిరింది. ఈనెల 16న బాధితుడు ఏసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం సురేంద్రారెడ్డి సబ్ రిజిస్ట్రార్‌ను కలిసి రూ.10వేలు ఇవ్వగా డాక్యుమెంట్ రైటరుకు ఇవ్వాలని ఆయన సూచించారు. ఆ ప్రకారమే డాక్యుమెంట్ రైటరుకు నగదు ఇచ్చారు. ఆ డబ్బు సబ్ రిజిస్ట్రార్‌కు అందగానే ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. కేసు నమోదు చేసి సబ్ రిజిస్ట్రార్‌తోపాటు డాక్యుమెంట్ రైటర్ శ్రీహరిని అదుపులోకి తీసుకున్నారు. కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ల వద్ద పని చేసే వారిని కూడా ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని సోదాలు చేశారు. వారి నుంచి పలు డాక్యుమెంట్లు, నగదును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# నీ కక్షసాధింపులకు అంతముందా జగన్‌రెడ్డీ?





- పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టి అక్రమ అరెస్టులు
- నీలి పత్రికలు, ఛానళ్లతో నిజానికి సమాధి
- ఒక్క ఛాన్స్ అడిగింది ఇందుకేనా?

చైతన్యరథం-ప్రత్యేకప్రతినిధి

జగన్మోహన్ రెడ్డి కక్షసాధింపులకు అడ్డూ, అదుపు లేకుండా పోతోంది. ఒక్క ఛాన్స్ ఇవ్వండి..ఒక్కసారి నన్ను కూడా చూడండి..మీ సేవకుడినవుతానని 2019 ఎన్నికల్లో ప్రచారం ఊదరగొట్టాడు. పాదయాత్ర పేరుతో నోటికొచ్చిన అబద్ధాలన్నీ చెప్పుకుంటూ అన్ని వర్గాలనూ అర్థం లేని హామీల పేరుతో మోసం చేశా డు. అధికారంలోకి వచ్చాక తాను సేవకుడు కాదు..ఓ నియంత అని రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. మరోసారి తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి తనకు అడ్డొచ్చే వారిని, అడ్డొస్తారనే అనుమానం వచ్చిన వారిని అక్రమ కేసులతో జైళ్లలో మగ్గబెట్టి తన నిరంకుశత్వాన్ని నిరూపిస్తున్నాడు. 10నెలల క్రితం కడపలో జరిగిన ఓ సర్వసాధారణమైన సంఘటనపై నమోదు చేసిన బెయిలబుల్ సెక్షన్ 324తో నమోదైన ఎఫ్ఐఆర్‌ను అడ్డుపెట్టుకుని, అదే ఎఫ్ఐఆర్ లో 307 సెక్షన్ పెట్టి బీటెక్ రవిని అక్రమంగా కిడ్నాప్ చేయించాడు. విషయం బయటకు పొక్కే సరికి అరెస్టు అంటూ కవర్ చేసుకుని బీటెక్ రవిని జైలుకు పంపి బీటెక్ రవిని చంపేందుకు చేసిన కుట్రకు తెర దించారు.

సేవకుడినంటూ అమాయక ప్రజలను మోసగించి ఓట్లు దండుకుని ముఖ్యమంత్రి పీఠమెక్కిన జగన్మోహన్ రెడ్డి మొదటి రోజు నుండి ప్రతిపక్షంపై కక్షసాధింపులే పరమావధిగా పెట్టుకుని వ్యవహరిస్తున్నాడు. ప్రతిపక్ష నేత చంద్రబాబు, పార్టీ నేతలపై జగన్మోహన్‌రెడ్డి తన సైకోయిజాన్ని ప్రదర్శిస్తున్నాడు. తాజాగా ప్రతిపక్షనేత చంద్రబాబుపై అసంబద్ధమైన కేసులో ఇరికించి జైలుకు పంపి 53రోజులు జైలులో మగ్గబెట్టి, నేడు బెయిల్ వస్తే దానిపై కూడా రాద్ధాంతం చేస్తున్న దుర్మార్గపు ఆలోచన జగన్ రెడ్డిది. ఇది చాలక చంద్రబాబుపై ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్,మద్యం కేసు, ఇసుక దోపిడీ అంటూ కేసులు పెట్టి వేదిస్తున్నాడు. ఇదిలా ఉంటే పులివెందుల నియోజకవర్గంతో తనకుఎదురొస్తాడు,ఓడిస్తాడనే భయంతో బీటెక్ రవిని ఈనెల 14న అక్రమకేసులో ఇరికించారు. జైలులో ఉన్న బీటెక్ రవిని పరామర్శించిన నేతలు రవి చెప్పిన వాస్తవాలను మీడియాకు వెల్లడించేసరికి వైసీపీలో వణుకు మొదలైంది. బీటెక్ రవి అరెస్టుతో వైసీపీపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు జగన్‌రెడ్డి తన నీలిపత్రిక సాక్షిలో తప్పుడు రాతలు రాసి ప్రజల్లో అసత్య ప్రచారం చేయడానికి తెరలేపాడు.వివిధ పార్టీలకు టీడీపీతో పొత్తులను అంటగట్టి పిచ్చి రాతలు రాసి రాష్ట్రప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నాడు. నిజాలను కప్పిపెట్టేందుకు నీలి మీడియాతో విషప్రచారం చేయిస్తున్నాడు. సోషల్ మీడియాలోనూ డిబేట్ల పేరుతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. ఒక్క ఛాన్స్ ఇస్తే మీ భవిష్యత్తులను బాగుచేస్తానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి నేడు రాష్ట్ర ప్రజలను అక్రమ కేసులు, నిర్బంధాలు, అరెస్టులు, దాడులు, బెదిరింపులతో భయపెడుతున్నాడు. ఇందుకేనాఒక్క ఛాన్స్ అడిగింది అని రాష్ట్ర ప్రజలు అనుకునేలా నియంతపాలన కొనసాగిస్తున్నాడు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకో ప్రభుత్వానికి చరమగీతం పాడడమే తమ లక్ష్యంగా రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు.













## టూకీగా..!

### విద్యార్థి మేలుకో.. భవిష్యత్తు కాపాడుకో!

విశాఖపట్నం: విద్యార్థి మేలుకో.. భవిష్యత్తు కాపాడుకో కార్యక్రమం పోస్టర్లను టీఎస్ఎన్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్ గురువారం విశాఖపట్నంలో ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో 120 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. విద్యా వ్యవస్థతో ప్రయోగాలు చేసి వ్యవస్థను భ్రష్టుపట్టించారని విమర్శించారు. టీఎస్ఎన్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి మేలుకో.. భవి ష్యత్తు కాపాడుకో.. కార్యక్రమం నిర్వహిస్తారు. విద్యాసంస్థల వద్ద అవ గాహన కార్యక్రమాలు చేపడతారు. విద్యార్థులకు సీఎం చేసిన మోసంపై డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో ఫిర్యాదు చేస్తారు.

### విరాళాల్లో బీఆర్ఎస్ టాప్!

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో 2022-2023 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్ పార్టీకి అత్యధికంగా విరాళాలు వచ్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. బీఆర్ఎస్‌కి మొత్తం రూ.683 కోట్ల విరాళాలు వచ్చాయి. వైసీపీకి రూ.68 కోట్లు విరాళాలు రాగా, టీడీపీకి రూ.11.92 కోట్లు విరాళాలు వచ్చాయని ఈసీ వెల్లడించింది.

### నేడు విశాఖకు పవన్



అమరావతి: జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుక్రవారం విశాఖ వెళుతున్నారు. ఫిషింగ్ హర్బర్‌లో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తారు. బాధితులను పరామర్శించి 49 కుటుంబాలకు జనసేన తరపున రూ.50 వేల చొప్పున సాయం అందజేస్తారు.

# ఎన్నికల వేళ మహిళల ఓట్ల కోసం మొక్కుబడి పెళ్లి కానుకలు: సుజాత

- 7 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న చంద్రబాబు ఎంతమందికి ఇచ్చారు?
- 12లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న జగన్ రెడ్డి ఇచ్చినది ఎందరికి?
- దగా చేసిన జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమేందుకు ప్రజలంతా ఏకమవుతున్నారు



అమరావతి: మహిళల సంతోషమే, రాష్ట్ర, దేశ సంతోషమని గట్టిగా నమ్మిన పార్టీ తెలుగుదేశమని మాజీమంత్రి పీతల సుజాత అన్నారు. ఆ క్రమంలోనే స్వర్గీయ ఎన్టీఆర్ స్త్రీల కోసం అనేక పథకాలు అమ లుచేసి, వారిని సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రోత్సహించారని.. తరువాత చంద్రబాబు డ్వాక్రా సంఘాలతో మహిళల శక్తి యుక్తుల్ని ప్రపంచానికి చాటిచెప్పి, దీపం వంటి పథకాలతో మహిళలకు అండగా నిలిచారన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల దగ్గర పడుతున్న వేళ మహిళల ఓట్ల కోసం మొక్కుబడి పెళ్లి కానుకలు అంటూ జగన్ రెడ్డి మోసం చేస్తున్నారని విమర్శిం చారు. మహిళా సాధికారత కోసం తెలుగుదేశం పార్టీ చేసిన కృషి అనన్య సామాన్యం అన్నా రు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లోని మహిళల సంతోషం కోసం చంద్రబాబు తన పాలనలో అనేక గొప్ప పథకాలు అమ లు చేశారు. వాటిలో ప్రధానమైంది పెళ్లి కానుక పథకం. పెళ్లిళ్లు చేయాలంటే పేద, మధ్యతరగతి వర్గాలు తల తాకట్టు పెట్టాల్సి న పరిస్థితులు ఉండేవి. వాస్తవంలో ఆయా వర్గాలు పడే బాధలు చూసే, చంద్రబాబు పెళ్లికానుక పథకం ప్రారంభించారు. పథ కం ప్రారంభించిన ఒక్క ఏడాదిలోనే 80 వేల మంది ఆడబిడ్డలకు నేరుగా ఆర్థిక సహాయం అందించిన ఘనత చంద్రబాబు ది. నూతన వధూవరులు పెళ్లి పీటలపై ఉన్నప్పుడే పెళ్లికానుక కింద ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక సహాయాన్ని దంపతులకు అందించిన ఏకైక పార్టీ దేశంలో తెలుగుదేశం ఒక్కటే. పెళ్లికానుక ఆర్థిక సహాయాన్ని టీడీపీ ప్రభుత్వం కల్యాణమిత్రలద్వారా నేరుగా వధువులకు అందించిందని సుజాత వివరించారు.

### నాలుగేళ్లు నిలిపివేసిన జగన్‌రెడ్డి

2019లో ముఖ్యమంత్రి అయినప్పటి నుంచీ 2023 వరకు జగన్‌రెడ్డి పెళ్లికానుక పథకం గురించే ఆలోచించలేదు. పేద, మధ్య తరగతి వర్గాలను జగన్ కావాలనే నిర్లక్ష్యం చేసి, పెళ్లిళ్ల సమయాల్లో ఆయా వర్గాలను దారుణంగా వంచించాడు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పుడు తన అవినీతి పత్రిక సాక్షిలో తాటికాయంత అక్షరాలతో పెళ్లికానుక కింద తన ప్రభుత్వం ఇంత ఇచ్చింది..అంత ఇచ్చిందని దుష్ప్రచారం చేస్తున్నాడు. 2019లో తన ప్రభుత్వం వచ్చాక అంతకుముందు టీడీపీ ప్రభుత్వంలో వచ్చిన పెళ్లికానుక పథకం దరఖాస్తుల్ని జగన్ రెడ్డి ఎందుకు ఆమోదించలేదు? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఎందుకు ఇన్నేళ్లుగా ఆర్థిక సహాయం చేయలేదు? నాలుగేళ్లపాటు పెళ్లికానుక పథకాన్ని అటకెక్కించిన జగన్ రెడ్డి, కేవలం ఎన్నికల సమీపిస్తున్న ఆఖరి ఏడాదిలో తూతూమంత్రంగా తిరిగి అమలు చేయడానికి సిద్ధమయ్యాడని సుజాత విమర్శించారు.

### మహిళలు ఛీ కొడతారన్న భయంతోనే..

టీడీపీ ప్రభుత్వం ఒకే సంవత్సరంలో 80వేల మంది లబ్ధిదారులకు పెళ్లికానుక పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తే.. జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో కేవలం 46 వేల మందికే ఇచ్చాడు. వాస్తవంగా నాలుగేళ్లపాటు ఈ పథకం అమలు చేయలేదు. 2019, సెప్టెంబర్ 19న జీవో నెం-105, మరలా 2020, ఏప్రిల్ 2వ తేదీన ఇంకో జీవో ఇచ్చాడు. తర్వాత 2020, నవంబర్ 11న విజయవాడలో అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమంలో జగన్‌రెడ్డి మాట్లాడుతూ పెళ్లికానుక పథకానికి సంబంధించిన దరఖాస్తులన్నింటినీ తన ప్రభుత్వం ఆమోదిస్తుందన్నాడు. పార్టీలు.. కులమతాలు.. ప్రాంతాలకు అతీతంగా పథకాన్ని అమలుచేస్తుంది అని గొప్పగా ఉపన్యాసమిచ్చాడు. కానీ మరలా పెళ్లికానుక ఊసెత్తలేదు. చివరకు ఎక్కడ తనను మహిళలు ఛీ కొడతారో అన్నభయంతో ఇప్పుడు హడావుడిగా పెళ్లికానుక పథకాన్ని తానే గొప్పగా అమలుచేస్తున్నట్టు పచ్చి అబద్ధాలతో పత్రికల్లో ప్రకటనలు ఇచ్చాడని సుజాత దుయ్యబట్టారు.

### 4లక్షల పైచిలుకు దరఖాస్తుల్ని పరిష్కరించాలి

గతంలో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, రాష్ట్రానికి లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, అన్నివర్గాల వారికి చంద్రబాబు అనేక పథకాలు అమలుచేశారు. రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్ గా మార్చారు. ఆనాడు టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రకటించిన బడ్జెట్ రూ.7 లక్షలకోట్లు మాత్రమే. కానీ నేడు జగన్ రెడ్డి హయాంలో చివరి ఏడాది కూడా కలిపితే మొత్తం బడ్జెట్ రూ.12 లక్షలకోట్లకు పైనే ఉంటుంది. ఇంత భారీ మొత్తంలో బడ్జెట్ కేటాయింపులు పెరిగినా.. రాష్ట్రానికి వచ్చే ఆదాయం పెరిగినా కూడా జగన్ రెడ్డి పెళ్లికానుక పథకం సమగ్రంగా ఎందుకు అమలుచేయలేక పోయాడు? 12 లక్షల కోట్ల బడ్జెట్ ఉండి కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెళ్లికానుక పథకం అందించకపోవడం జగన్ రెడ్డి మోసం కాదా? నాలుగేళ్లపాటు ఆయా వర్గాలు పెళ్లిళ్లు చేసుకోవడానికి నానా ఇబ్బందులు పడినా జగన్ రెడ్డి వారిపై ఎందుకు కనికరం చూపలేదు? రాష్ట్ర వ్యాప్తంగా పెళ్లికానుక పథకం కింద 4లక్షల పై చిలుకు దరఖాస్తులు వచ్చాయి. అన్ని దరఖాస్తులకు న్యాయం చేయాలని, ప్రతి ఒక్కరికి పెళ్లికానుక కింద ఆర్థిక సహాయం అందించాలని జగన్ రెడ్డిని సుజాత డిమాండ్ చేశారు.

### అర్థం పర్థంలేని నిబంధనలు ఎందుకు?

అర్హులని తెలిసినా.. వారికి అందించే పథకాల విషయంలో జగన్ రెడ్డి కావాలనే తలా తోకా లేని నిబంధనలు పెడుతున్నాడు. పెళ్లికానుక పథకాన్ని చంద్రబాబు ఎలాంటి నిబంధనలు లేకుండా అమలుచేశాడు. కానీ జగన్ రెడ్డి మాత్రం పెళ్లి చేసుకునే యువతీయువకుల వయస్సు ఇంత ఉండాలని.. యువతి కచ్చితంగా పదోతరగతి పాసై ఉండాలంటూ మరికొన్ని నిబంధనలు పెట్టాడు. జగన్ పెళ్లికానుక పేరుని వైఎస్ఆర్ కల్యాణమస్తుగా మార్చడంపై శ్రద్ధ పెట్టాడు తప్ప.. పథకం అమలు, అర్హులైన లబ్ధిదారుల స్థితిగతులపై ఎలాంటి ఆలోచనా చేయలేదు. పదో తరగతి చదవాలనే నిబంధన పెట్టిన జగన్‌రెడ్డి పాఠశాలల విలీనం పేరుతో పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు ఎందుకు ప్రాథమికవిద్యను దూరం చేశాడు. విలీనం ముసుగులో 15వేలకు పైగా పాఠశాలల్ని ఎందుకు మూసేశాడు? ఇంటర్ విద్యార్థినీ, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఎందుకు రద్దు చేశాడు? ఒకవైపు ఇలాంటి దిక్కుమాలిన పనులుచేస్తూ మరోపక్క పదో తరగతి చదవాలి..ఇంటర్ చదవాలి అని నిబంధనలు పెట్టడం నిజంగా పథకం కింద ఇచ్చే సొమ్ము ఎగ్గొట్టడానికి చేస్తున్న గిమ్మిక్కు కాదా అని సుజాత నిలదీశారు.

### జగన్ పాలనలో మహిళల భద్రతే ప్రశ్నార్థకంగా మారింది

చంద్రబాబు హయాంలో పసుపు-కుంకుమ కింద డ్వాక్రా మహిళలకు నేరుగా రూ.21 వేల కోట్లు అందాయి. జగన్ రెడ్డి పెళ్లికానుక పథకంలోనే కాకుండా ఆసరా పేరుతో కూడా డ్వాక్రా మహిళల్ని వంచిస్తున్నాడు. డ్వాక్రామహిళల రిజర్వ్ ఫండ్ సొమ్ము రూ.400 కోట్లను జగన్‌రెడ్డి తన ప్రచారానికి దుర్వినియోగం చేశాడు. అభయహస్తం నిధులు రూ.2,100 కోట్లు కూడా జగన్ రెడ్డి కాజేశాడు. తన స్వార్థం కోసం డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేయాలని జగన్‌రెడ్డి చూస్తున్నాడు. మరోపక్క కల్తీ మద్యంతో మహిళల తాళిబొట్లు తెంపుతూ.. తన ఖజానా నింపుకుంటున్నాడు.దాదాపు రాష్ట్రవ్యాప్తంగా జగన్‌రెడ్డి కల్తీ మద్యానికి 35లక్షల మంది అనారోగ్యం పాలై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని భయంభయంగా బతుకుతుంటే, 35 వేల ప్రాణాలు ఇప్పటికే గాల్లో కలిశాయి. జగన్‌రెడ్డి మహిళా ద్రోహిఅనడానికి ఇంతకంటే రుజువులేం కావాలి? జగన్‌రెడ్డి పాలనలో పట్టపగలే మహిళలు స్వేచ్ఛగా తిరగలేని దుస్థితి ఏర్పడింది. రాష్ట్రంలో శాంతిభద్రతల అమలుని జగన్ రెడ్డి పూర్తిగా గాలికి వదిలేశాడు. అంగన్‌వాడీలు.. ఆశావర్కర్లపై పని భారం పెంచి, జీతాలు పెంచకుండా వారిపై జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోంది. తమకు జరిగే అన్యాయంపై ప్రశ్నించే మహిళలపై తప్పుడు కేసులు పెట్టి హింసిస్తున్నాడు. ప్రభుత్వ కార్యక్రమాల పేరుతో తమ వద్దకు వచ్చే వైసీపీ నేతలు..మంత్రుల చొక్కాలు పట్టుకొని మహిళలు నిలదీస్తున్నారనే వాస్తవం జగన్ ఇప్పటికైనా గ్రహిస్తే మంచిదని సుజాత హితవు పలికారు.

# జగన్‌కు దళితులే తగిన బుద్ధి చెప్పడం ఖాయం

## విజయనగరంలో ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో దళిత శంఖారావం

విజయనగరం(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం దళితులపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా "దళిత శంఖారావం" కార్యక్రమం గురువారం విజయ నగరం ఉమ్మడి జిల్లా అధ్వర్యంలో విజయనగరంపట్టణం మెసానిక్ టెంపుల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్.ఎస్. రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో దళితులపై దాడులు జరుగుతున్న చర్యలు తీసుకోవడం లేదని, రానున్న ఎన్నికలలో జగన్‌కు దళితులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చంద్రన్న ప్రభుత్వం తెచ్చిన 27దళిత సంక్షేమ పథకాలను రద్దుచేసి జగన్‌రెడ్డి దళిత ద్రోహిగా మిగిలిపోయారని, రూ.33 వేల కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దారిమళ్లించారని అన్నారు. 12వేల ఎకరాల దళితుల అసైన్డ్ భూములు బలవంతంగా స్వాధీనం చేయడంతో పాటు... 50వేల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయని ద్రోహి జగన్‌రెడ్డి అని అన్నారు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగంకలిగించే కేసుల్లో దేశంలోనే ఏపీ నం.1గా నిలిచిందని ఎన్ సీఆర్ బి రిపోర్టు తెలిపిందన్నారు.



### విదేశీ విద్యకు అంబేడ్కర్ పేరు తొలగించడం దుర్మార్గం

"4లక్షల మంది దళిత సోదరులకు టిడిపి హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు. దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేడ్కర్ విదేశీ విద్యాపథకాన్ని నాలుగేళ్లపాటు అటకెక్కించి, అంబేడ్కర్ పేరు తొలగించి.. జగన్ రెడ్డి విదేశీవిద్యగా మార్చి అంబేడ్కర్‌ను అవమాపరిచారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశంపార్టీ మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే జగన్‌రెడ్డి మొదటి రెండేళ్లు తొలగించి మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బకొట్టారు. వ్యవసాయ భూమి ఉండటం భవిష్యత్తుకు ఒక భరోసా. సొంత భూమి ఆత్మగౌరవాన్ని పెంచుతుంది. దళితులు ఆత్మగౌరవంతో సగర్వంగా బ్రతికేందుకు తెలుగుదేశం ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం(ల్యాండ్ పర్చేజింగ్ స్కీము) తీసుకొస్తే జగన్‌రెడ్డి దాన్ని రద్దుచేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 50వేల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదు. దళిత బిడ్డలు సైతం కార్పొరేట్ విద్య అభ్యసించేందుకు చంద్రబాబునాయుడు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తీసుకొస్తే జగన్‌రెడ్డి దాన్ని రద్దు చేశాడు. 7748 మంది దళిత యువకులు ప్రయోజనం పొందిన ఇన్నోవాకార్ల పథకం రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి. ఎస్సీ, ఎస్టీ చెల్లిమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లి కానుక' రూ.లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదు. 15దళిత నియోజకవర్గాల మధ్యనున్న అమరావతిలో దళిత రాజధానిని నీరుగార్చారు. రాజ్యాంగం షెడ్యూల్డ్ కులాలు, తెగలకు ప్రసాధించిన హక్కులను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యంచేసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు దూరం చేయడాన్ని, దాడులకు పాల్పడుతూ అక్రమ కేసులతో వేధించడాన్ని, కుల, మత, ప్రాంత వర్గాల వారీగా చిచ్చుపెట్టి విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వైసీపీ విపరీత పోకడలకు అడ్డుకట్ట వేసి ఎస్సీ,ఎస్టీ హక్కులను కాపాడటానికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే దళిత, గిరిజన వర్గాలకు కల్పించిన హక్కులను చట్టబద్దంగా అమలు చేసి సాధికార సంక్షేమాన్ని అందిస్తాం."అని ఎమ్ఎస్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, నియోజకవర్గ ఇంచార్జ్‌లు కర్రోతు

# జగన్ ఆర్థిక అక్రమాల పుట్ట త్వరలోనే పగలబోతోంది

## ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కుటుంబాలు

చిలకలూరిపేట (చైతన్యరథం): ఆర్థిక నిర్వహణ ఎంత అస్తవ్యస్తంగా మారిందో కళ్లకు కడుతున్నాయని మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక అవకతవకలపై హైకోర్టు కూడా నోటీసులు జారీచేసే పరిస్థితి తీసుకుని వచ్చారని, త్వరలోనే జగన్ ఈ అక్రమాల పుట్ట పగలడం ఖాయమని ప్రత్తిపాటి అన్నారు. రాష్ట్రంలో ఎటుచూసినా గుంతలు తేలిన రోడ్లతో జనం పడరాని పాట్లు పడుతున్నారని వెల్లడించారు. సాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేయడంతో కరవు తీవ్ర స్థాయిలో పంజావిసురుతోందని అన్నారు. జీతాలు, పింఛన్ల కోసం ఉద్యోగులు, విశ్రాంత జీవులు ఏ నెలకా నెల కళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరి రాష్ట్రానికి వస్తున్న ఆదాయం ఎటు పోతోంది? తీసుకుని వస్తోన్న లక్షల కోట్ల అప్పులు ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాల్సిన తరుణం వచ్చిందని ప్రత్తిపాటి అన్నారు. వైసీపీ చెబుతున్నట్లు జగన్ పాలనే బావుంటే అసలు ఇంత భారీస్థాయిలో అప్పులెందుకు చేయాల్సి వస్తోంది కూడా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. చిలకలూరిపేట



నియోజకవర్గంలో యడ్లపాడు మండలం ఉప్పరపాలెంకు చెందిన 10 కుటుంబాల నుంచి పల్లపుబాబు, పల్లపు సుబ్బారావు, పల్లపు తిరుపతమ్మ, పల్లపు మోహన్, కర్ర గీత, కర్ర ప్రకాశం, పల్లపు కేశవ్, పల్లపు కళ్యాణ్, పల్లపు చైతన్య , రాముడు పలువురు కార్యకర్తలు ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో టీడీపీలో చేరారు. చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ప్రత్తిపాటి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గడిచిన నాలుగున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం, మంత్రి రజిని ఏమీ చేయలేదని పార్టీలో చేరిన వారంతా తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... స్థానికమంత్రి విడదల రజిని వైఖరిపై కూడా ఘాటు విమర్శలు చేశారు. రజినిది అంతా మోసపూరిత వైఖరి అని, ఆమె ఎలాంటి అభివృద్ధి చేయనందునే వైసీపీ నుంచి టీడీపీలో భారీగా వలసలు పెరిగినట్లు తెలిపారు. మంత్రి రజిని కుటుంబంలో తప్ప అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదన్నారు. తెలుగుదేశం– జనసేన కూటమి ప్రకటన తర్వాత ప్రజల్లో మరింత సానుకూల స్పందన వస్తోందని, రోజురోజుకీ పెరుగుతున్న చేరికలే అందుకు నిదర్శమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు, పెద్ద అంకమ్మ, మార్టూరి కిరణ్, తుర్లపాడు శ్రీను పలువురు గ్రామ నాయకులు ఉన్నారు.

## నల్లమిల్లి ఇంటి వద్ద దుండగులు హల్ చల్

### పోలీసులకు ఫిర్యాదు చేసిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అనపర్తి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటి వద్ద కొంతమంది దుండగులు హల్చల్ చేశారు. తెల్లవారుజామున కారులో ఇంటి వద్దకు విచ్చేసి.. హారన్లు మోగిస్తూ భయాందోళనకు గురి చేశారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ.. అనపర్తి పోలీస్ స్టేషన్లో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఫిర్యాదు చేశారు. ‘‘గురువారం తెల్లవారుజామున మా ఇంటి వద్ద కొం తమంది దుండగులు కారులో వచ్చి హారన్లు మోగిస్తూ హల్చల్ చేశారు. మా ఇంట్లో వంట చేసే మనిషిని పిలిచి, నా గురించి అడగ్గా ఆమె పడుకున్నారని సమాధానం ఇచ్చింది. దాంతో వారు ఆమెతో ఇబ్బందికరంగా ప్రవర్తించడంతో భయపడి తలుపులు మూసి, లోపలికి వచ్చింది. సీసీ కెమెరాలను పరిశీలిస్తే ఎవరనేది సరిగ్గా తెలియలేదు. గత నాలుగున్న రేళ్లుగా నియోజకవర్గంలో అనేక చోట్ల నాపై భౌతికంగా దాడి చేసేందుకు ప్రయత్నించారు. రెండు సందర్భాల్లో నా ఇంటిపై దాడి చేసేందుకు కొంతమంది వైసీపీ కార్యకర్తలు ప్రయత్నించారు. ఇప్పుడు నా ఇంటి వద్దకు వచ్చి నా గురించి ఆరా తీశారు. నాకు ప్రాణహాని ఉందని గతంలోనే ఎస్పీకి ఫిర్యాదు చేశాను. కానీ, ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు’’ అని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## వచ్చే ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

### రంపచోడవం ఇంటింటి ప్రచారంలో వంతల రాజేశ్వరి



రంపచోడవం (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, 2024లో టీడీపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి పేర్కొన్నారు. గురు వారం రంపచో దవరం మండలం, ఫోక్స్‌పేట పంచాయతీలో మండల అధ్యక్షులు కారం సురేష బాబు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారెంటీ కార్య క్రమం నిర్వహించారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథ కాలు ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. వైసీపీ పాలనలో నష్టపోయిన ప్రతి వర్గాన్ని టీడీపీ ప్రభుత్వం ఆదు కుంటుందన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు టీడీపీని గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారం సురేష్ బాబు, గొర్లె సునీత, మహమ్మద్ రియాజ్,కారం సింహాచలం, కుప్జుమ్ బాపన్న దొర, మడకం పండు దొర,కారం పోచమ్మ, కోసు నాగన్న దొర, చొడి నరేష్, కారం గోపాలకృష్ణ, కారం పోతురాజు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో మహిళల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం

### మైలవరంలో మిట్టగూడెంలో దేవినేని ఉమా ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

మైలవరం (చైతన్యరథం): మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్న లక్ష్యంతో వారికి తెలుగుదేశంపార్టీ పెద్దపేట వేస్తుందని, తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా ఒక్కొక్కరికి రూ.15వేలు అందిస్తుంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఐదు సంవత్సరాలలో రూ.90 వేలు వారి ఖాతాలో జమ చేస్తుంది. ఆర్టీసీ బస్సులలో మహిళలందరికీ టిక్కెట్ లేని ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు, బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, డ్వాక్రా పథకాల ఏర్పాటుతో వారి జీవితాల్లో వెలుగు నింపిన ఘనత తెలుగుదేశంపార్టీదేనని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి తెలుగుదేశంపార్టీ కృషి చేస్తుంది వారిని బలవపేతం చేసేందుకు మహాశక్తి పథకాలు ప్రకటించడం జరిగిందన్నారు. మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం మిట్టగూడెంలో జరిగిన బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. వర్షం సైతం లెక్కచేయకుండా జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి




సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : వేగుళ్ళ జోగేశ్వరరావు



మండపేట (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వం పట్ల విసిగి చెందారని, టిడిపి – జనసేన సంకీర్ణ ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట మండలం, ఇప్పనపాడు గ్రామంలో ‘‘బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ’’ కార్యక్రమంలో గురువారం జనసేన, టిడిపి శ్రేణులతో కలసి క్లస్టర్ 2లో యూనిట్ 8 లో ఎమ్మెల్యే ఇంటింటికీ పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికి నీరు, పూర్ టు రిచ్, బిసి రక్షణ చట్టం గురించి ప్రజలకు వివరించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భవిష్యత్తులో జనసేన – టిడిపి ఉమ్మడి ప్రభుత్వం రాబోతుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడ్డానికి, ప్రజల ఆస్తులు రక్షణకు, ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా సంకీర్ణ ప్రభుత్వం వలనే సాధ్యమని ప్రజలు భావిస్తున్నారన్నారు. బటన్ నొక్కడం తప్ప వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ప్రజలు చెప్పడం హర్షణీయమన్నారు. ఒక్క చిన్న అవకాశం ఇవ్వండని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు అశేష మెజార్టీ ఇచ్చి 151 ఎమ్మెల్యేలును గెలిపిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యం అన్నారు. ఈ ప్రభుత్వంలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్తు, మహిళల రక్షణ కోసం పవన్ కళ్యాణ్, చంద్రబాబు కలిసి ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందన్నారు. సంకీర్ణ ప్రభుత్వంతోనే ప్రతీ ఒక్కరి భవిష్యత్తుకు నమ్మకమైన గ్యారెంటీ ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే ముడిపడి ఉందని సందప సృష్టికర్త చంద్రబాబు అని సంపదను సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువచేసి సమసమాజత్వాన్ని స్థాపించాలన్నదే జనసేన టిడిపి ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయడమే టీడీపీ-జనసేన లక్ష్యం

### - కోవెలమూడి రవీంద్ర, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్

గుంటూరు చైతన్యరథం: రాబోయే ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేయడమే టీడీపీ–జనసేన లక్ష్యం అని కోవెలమూడి రవీంద్ర, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లే టీడీపీ, జనసేన ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా ‘‘బాబు ష్యురిటీ – భవిష్యత్తుకు గ్యారెంటి’’ కార్యక్రమంలో భాగంగా టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జనసేన పశ్చిమ సమన్వయ కర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో 22వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు షేక్ నాగూర్ వలి నేతృత్వంలో శ్రీనివాసరావు పేటలో గురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉమ్మడి మ్యానిఫెస్టో ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర, బోనబోయిన శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ... సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటిని నెరవేర్చకుండా ప్రజలను



ఎలా మోసం చేస్తున్నారో ప్రజలకు వివరించామన్నారు. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపు పై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

## రూ.43 వేల కోట్ల దోపిడి కేసులో

# జగన్ కోర్టుకు హాజరు కాకుండా శాశ్వత మినహాయింపు ఇస్తారా?

తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని చట్ట విరుద్ధమైన మార్గాల్లో రూ.43వేల కోట్లు అక్రమంగా పోగేసుకొన్నట్లు సీబీఐనే తన ప్రాథమిక నివేదికలో నిగ్గు తేల్చింది. రూ.43వేల కోట్ల అక్రమాస్తులకు సంభందించిన ఈ కేసులో విచారణ ట్రయల్ కోర్టులో పదేళ్లుగా పెండింగ్‌లో వున్నా సీబీఐ పట్టించుకోవడం లేదు.ఏపీ ముఖ్యమంత్రిగా వుండి జగన్ రెడ్డి న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేస్తున్నప్పటికి సీబీఐ ప్రేక్షక పాత్ర పోషిస్తుంది. క్రిమినల్ ట్రయల్‌కు, నిందితుడు జగన్ రెడ్డికి, సీబీఐ మధ్య క్విడ్-ప్రోకో ఏర్పాటు అయింది. జగన్ క్రిమినల్ ట్రయల్ కు హాజరు కాకుండా శాశ్వత మినహాయింపు ఇస్తూ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఎంపి రఘురామ రాజు దాఖలు చేసిన కేసును కొట్టేస్తూ తెలంగాణా హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సీబీఐ ఇంతవరకు సవాల్ చెయ్యక పోవడంలో ఆంతర్యం ఏమిటి? సవాల్ చెయ్యక పోగా నిందితుడు జగన్‌కి సహకరించడం ఏమిటి? ఇది ఆందోళన కలిగించే అంశం. జగన్ రెడ్డి అక్రమార్జనపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు మేరకు సీబీఐ కేసు నమోదు చేసి చార్జి షీట్లు దాఖలు చేసింది.పదేళ్లుగా పెండింగ్ లో వున్న ఈ 11 సీబీఐ కేసుల విచారణకు ఇప్పటివరకు 3041 సార్లు వాయిదా వేసింది సీబీఐ కోర్టు. కేసులను వాయిదా పడేలా ముఖ్యమంత్రి జగన్‌కి స్వేచ్ఛనిచ్చింది. సీబీఐ కోర్టు విచారణకు హాజరు కాకుండా సీబీఐ శాశ్వత మినహాయింపు ఇవ్వడం ఏమిటో అర్ధం కావడం లేదు. దేశ అత్యున్నత నేర పరిశోధనా సంస్థ సీబీఐ వున్నది ఎవ్వరి కోసం? ఆర్ధిక,ఇతర నేరాలు నిగ్గు తెల్చి నేరస్తులను శిక్షించడానికి వున్నదా ? ఆర్ధిక నేరస్తులను రక్షించడానికి వున్నదా? అక్రమార్కులు పట్ల వేట కుక్క కావాల్సిన సీబీఐ ఆర్ధిక నేరగాళ్లకు వీర గంధాలు పూయడం ఏమిటి? జవ సత్వాలతో కూడిన వ్యవస్థలను రాజ్యాంగ నిర్మాతలు ఏర్పాటు చేసింది ఎందుకు? వేలకోట్ల ప్రజాధనం దోపిడీ చేసిన వారి పట్ల సీబీఐ ఉదాసీనంగా వ్యవహరించడం ఏమిటి? వేల కోట్ల ప్రజాసంపదను ప్రభుత్వ సహకారంతో లూటీ చేసిన వారిపై విచారణ జరిగే తీరు ఇదేనా? సియం జగన్ రెడ్డి స్థానంలో మరో సామాన్యుడు ప్రజా సంపదను దోపిడీ చేసి వుంటే విచారణ ఇలానే చేసి వుండేవారా? ఎల్ల వేళలా కంటికి రెప్పలా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాల్సిన ముఖ్యమంత్రి ఎల్లలెరుగని కుంభకోణాలతో జన ఖజానాకు చెందాల్సిన సమస్తాన్ని తనయుడుకి దోచిపెట్టిన తీరు నభూతో నభవిష్యత్ అన్నచందంగా సాగింది. దావుద్ ఇబ్రహీం లాంటి వాళ్ళు మాఫియా డాన్‌గా ఉగ్రవాదిగా దేశానికి చేసిన చెరుపు కంటే ఆర్ధిక ఉగ్రవాదానికి కేంద్ర బిందువు గా జగన్ రాష్ట్రానికి చేసిన ద్రోహం ఎక్కువ.భవిష్యత్ లో జగన్ తరహా అవినీతి జరగకుండా నిరోదించాలి అంటే సీబీఐ భాధ్యతగా, కటినంగా, వత్తిళ్లకు లొంగకుండా వ్యవహరించాల్సిన అవసరం లేదా?

రాజన్న ఒక వైపు రాజ్యం ఎలుతుంటే, మరో వైపు యువనేత చీకటి రాజ్యం ఎలింది వాస్తవం అని, తండ్రి వైఎస్ హయాంలో ఫైలు కదలాలి అంటే అందుకు జగన్‌కి ముడుపులు ముట్టాల్సిందే అని సీబీఐ దాఖలు చేసిన నీకిది-నాకది చార్జి షీట్లలో ఘోషించింది కూడా ఇదే. తండ్రి తంత్రాన్ని, కొడుకు కుతంత్రాన్ని, ముడుపుల తతంగాన్ని కళ్ళకు కట్టే చిత్ర, విచిత్ర మైన అంశాలను ఎన్నింటినో వెలికి తీసి 11చార్జి షీట్లు వేసింది సీబీఐనే, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ 6 చార్జి షీట్లు వేసింది. ప్రాథమిక విచారణలో రూ.43 వేల కోట్లు ప్రజాధనం దోపిడి అయినట్లు నిగ్గు తేల్చింది సీబీఐ నే, వేలకోట్ల ఆస్తులు జప్తు చేసింది సీబీఐనే. మొదట్లో జగన్ వంటి ఆర్ధిక నేరగాళ్లకు బెయిల్ ఇస్తే దోపిడీకి లైసెన్సు ఇచ్చినట్లేనని సర్వోన్నత న్యాయస్థానికి చెప్పింది సీబీఐనే, ఇన్ని కోణాలున్న ఇలాంటి కేసును నేను చూడటం నా సర్వీసులో మొదటిసారి అని మాజీ సీబీఐ డైరెక్టర్‌ఏ, పిసింగ్ వ్యాఖ్యానించారు. ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేలకోట్లు ఎలా సంపాదించారు అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ప్రశ్నించారు. జనాన్ని కొట్టి జగన్‌కి దోచి పెట్టడమే లక్ష్యంగా సాగిన వైఎస్ పరిపాలన నిలువెల్లా అవినీతి మయం అని కాగ్ నివేదికలు అద్దం పట్టాయి. అయినా కేసు విచారణ పదేళ్ళుగా పెండింగ్ లో వుండటానికి కారణం జగన్- సీబీఐ క్విడ్-ప్రోకో జరిగిందని ప్రజలు భావిస్తున్నారు. టన్నుల కొద్దీ సాక్ష్యాలతో నేర తీవ్రత కళ్ళకు కడుతున్నా విచారణ ఎందుకు తెమలటం లేదు అన్న ప్రశ్నలకు సీబీఐ సమాధానం చెప్పాలి. దశాబ్దాల పాటు దేకుతున్న అవినీతి కేసులు దశ ఎప్పుడు తిరుగుతుందో, ఎప్పుడు నేరగ్రస్తుల రాజకీయాల ఫీడ విరగడ అవుతుందో అని దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

హైకోర్టు ఆదేశాలతో జగన్ అక్రమాస్తుల పై సిబిఐ విచారణ చేసి రూ.43వేల కోట్లు దోపిడీ చేసినట్లు ప్రాథమిక విచారణలో సిబిఐ నిగ్గు తేల్చింది. పదేళ్ళు దాటిపోతున్నా జగన్‌పై నమోదు అయిన కేసులకు అతీగతీ లేదు. ప్రతి శుక్రవారం కోర్టుకు రావాలన్న సిబిఐ కోర్టు ఆదేశాలను ధిక్కరించి దాదాపు అయిదేళ్లుగా సాకులు చెబుతూ తప్పించుకొంటున్నా దర్యాప్తు సంస్థ చోద్యం చూస్తుంది. వాయిదాలపై వాయిదాలు వేస్తూ ఏళ్ల తరబడి కొనసాగుతున్న విచారణలు అధికార పక్షం కనుసన్నల్లో దర్యాప్తు సంస్థలు పిల్లి మొగ్గలు వెయ్యడం వల్లనే అవినీతి సామ్రాట్ జగన్ ఆటలు సాగుతున్నాయి. రాజకీయ నాయకుల కేసుల దర్యాప్తులో ఆలస్యానికి కారణం ఏమిటో ఈడీ,సీబీఐ స్పష్టంగా చెప్పడం లేదని సర్వోన్నత న్యాయస్థానం గత ఏడాది తప్పు పట్టింది. కేసులను ఏళ్లతరబడి సాగదీస్తూ నేరస్థులకు రక్షణ నిలుస్తున్నాయి దర్యాప్తు సంస్థలు. మేం అధికారంలోకి రాగానే రాజకీయ నాయకులపై వున్న అవినీతి కేసులు అంతు తేలుస్తాం,విచారణ వేగంగా పూర్తిచేసి రాజకీయాలను ప్రక్షాలన చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ 2014 ఎన్నికల ప్రచార సభల్లో మోతెక్కించారు. పదేళ్ళు కావస్తుంది మోడీ అధికారంలోకి వచ్చి. కానీ ఆర్ధిక నేరస్థులపై ఈగైనా వాలక పోగా. ఆర్ధిక నేరస్థుడు జగన్ రాజ్యం ఏలుతున్నాడు. భారత దేశ రాజకీయ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు ఎదుర్కొనన్ని అవినీతి కేసులు ఎదుర్కొంటున్నది జగన్మోహన్ రెడ్డెనని చెప్పాలి. పదేళ్లుగా ఆర్ధిక నేరగాళ్ల అంతు చూసే దిశగా మోడీ అడుగులు పడలేదు. మోడీ పాలనలో అవినీతి పరులకే మంచి రోజులు వచ్చాయి. ఆర్ధిక నేరస్థులను సహించేది లేదన్న మోడీ విస్పష్ట హెచ్చరిక పసలేనిదిగా మిగిలి పోయింది.

అవినీతి పరుల భరతం పట్టేందుకు 1963 ఏప్రియల్ 1వ తేదీన ఆల్ ఫూల్స్ డే నాడు సీబీఐ ఆవిర్భవించింది. నేడు దాని పనితీరు అవినీతి కేసుల విచారణను ఫూల్స్ చెయ్యడమే పనిగా పెట్టుకొన్నది. రాను, రాను రాజుగారి గుర్రం గాడిద అయినట్లు సీబీఐ పని తీరు బ్రష్టు పట్టి పోయింది. కేంద్రంలో ఎవరు అధికారంలో వుంటే వారి గూటి చిలుకగా మారి పోయింది. అధికార రాజకీయ ప్రయోజనం చేకూర్చే పని ముట్టుగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకొన్నది. కేంద్ర ప్రభుత్వ పంజరంలో చిలుకగా సీబీఐ మారిందని కోర్టులు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా మార్పు లేదు. సీబీఐ ఇంతగా దిగజారిపోవడానికి మూల కారణం ఏమిటో అందరికీ అర్ధం అవుతుంది. ఏటా రూ.800 కోట్ల ప్రజాధనంతో నడుస్తున్న సీబీఐ రికార్డును గమనిస్తే ఎంత నేల బారుగా అఘోరిస్తుందో బోదపడుతుంది. ఇటువంటి వ్యవస్థ వున్నది ఎవరి కోసం? అవినీతి, అక్రమార్కులకు వంతపాడటానికా? అవినీతి, అక్రమార్కుల పట్ల వేట కుక్క కావాల్సిన సీబీఐ ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టి, వేధించే వేట కుక్కగా మారింది. రాజకీయ అవసరాల కోసం జగన్‌పై ఈగ వాలకుండా కేంద్ర ప్రభుత్వ పెద్దలు కూడా గుట్టుగానే కాచుకొంటున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి.

అవినీతి జరిగింది అనడానికి టన్నుల కొద్ది పత్రాలు, సాక్ష్యాలు వున్నా ఆ కేసులు ముందుకు సాగకుండా సీబీఐ నే అడ్డుకొంటున్నది. రూ.43 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయినట్లు సీబీఐ తన ప్రాథమిక నివేదికలో నిగ్గు తేల్చింది. ఆ లూటీలో జగన్ చేసిన కుట్రల చిట్టా ఎంత పెద్దదో సీబీఐ, ఈడీ వెలువరించిన 16 చార్జి షీట్లను పరిశీలిస్తే తెలుస్తుంది. జగన్ అవినీతి చీకటి కోణాలను ఏకరువు పెట్టి జగన్ దగాను బదా, బదలు చెయ్యాల్సిన భాధ్యత కేంద్రానికి కానీ, సీబీఐకి లేదా? జగన్ కేసుల విచారణ ఇంకేన్నేళ్లు కొనసాగిస్తారు? చట్టం ముందు అందరూ సమానులే అన్న సూక్తి జగన్ విషయంలో ఎందుకు అమలు కావడం లేదు అనే దానికి సీబీఐ సమాదానం చెప్పాలి. చిన్న చేపల విషయంలో పెద్ద శిక్షలు వేసే చట్టాలు బడా తిమింగలాల కేసులకు సంభందించిన విషయంలో చట్టాలు ఎందుకలా చట్టు బండలు అవుతున్నా యన్న ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. కావునా జగన్ అవినీతి కేసుల విచారణ సీబీఐ ఇంకెన్నేళ్ళు కొనసాగిస్తుంది. చట్టం ముందు అందరు సమానులే అన్న సూక్తి జగన్ విషయంలో ఎందుకు అమలు కావడం లేదు.? వివేకా హత్యకు ప్రధాన సూత్రదారులు అవినాష్ రెడ్డి,ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి అని సిబిఐ చార్జి షీటులో నిర్ధారించింది.అవినాష్ రెడ్డిని అరెష్టు చెయ్యాలని సిబిఐ అధికారులు అనుకొన్నా అది జరగలేదు. సిబిఐ కేంద్ర ప్రభుత్వ పంజరంలో చిలుకలా వ్యవహరిస్తూ ప్రధాన కేసులన్నింటినీ నీరుకారుస్తున్నది సిబిఐ. ఇది సీబీఐ-జగన్ అనుభంధం ఫలితమే అని చెప్పాలి. సీబీఐ-జగన్ రెడ్డి మధ్య నీకిది-నాకది అనే బలమైన ఒప్పందం జరిగింది? అందుకే జగన్ కేసులు ముందుకు పోకుండా అడ్డు కొంటున్నారు. రూ.43 వేల కోట్ల అక్రమాస్తులకు సంభందించిన ఈ కేసులో విచారణ ట్రయల్ కోర్టులో పదేళ్లుగా పెండింగ్ లో వున్నా పట్టించుకోవడం లేదు.ఏపీ ముఖ్యమంత్రిగా వుండి జగన్ రెడ్డి న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేస్తున్నప్పటికి సీబీఐ మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తుంది.

## జగన్ లేఅవుట్‌లో పేద ప్రజల ప్రాణాలకు రక్షణ ఉందా?

**- కావలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు**




కావలి (చైతన్యరథం): కావలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నియోజకవర్గ టిడిపి కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ.. ఈనెల 28వ తేదీన "చలో దామవరం" కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఈ కార్యక్రమాన్ని పార్టీ కుటుంబ సభ్యులందరూ దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. జగనన్న కాలనీలో ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి ఇల్లు కూలిపోతే ప్రతిపక్షాలు విమర్శ చేయకూడదా..? అంటూ ఎమ్మెల్యేని సూటిగా ప్రశ్నించారు. మనిషి గట్టిగా నెడితే పడిపోయే ఇలాంటి ఇళ్ళల్లో రేపు పేద ప్రజలు నివాసం ఉంటే వారి ప్రాణాలకు రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు. గడప గడపకు తిరిగుతూ ఎం.ఎల్.ఏ ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రజలకు అబద్దాలు చెప్తున్నారని, జగనన్న ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవినీతిని బయటకు లాగి, అవినీతికి కారణమైన వారికి శిక్ష పడే విధంగా తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా కావలి రాజకీయాలపై పలు ఊహాగానాలు ఉన్నాయంటూ పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెబుతూ... అధిష్టానం నిర్ణయం మేరకే ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తున్నానని... ఇన్చార్జి అంటే అర్థం... పోటీ చేసేది కూడా నేనే అంటూ ధీమా వ్యక్తం చేశారు. లేనిపోని సందేహాలకు తావు లేకుండా తెలుగుదేశం, జనసేన పార్టీల ఐక్యతతో కావలిలో భారీ మెజారిటీ సాధిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇంటింటికీ మీ ఉయ్యూరు

**వికాలంగునికి ట్రై - సైకిల్ పంపిణీ**



గుంటూరు : గుంటూరు వెస్ట్‌లో ఇంటింటికీ మీ ఉయ్యూరు ప్రోగ్రాంలో తనకు ట్రై - సైకిల్ ఇప్పించవలసిందిగా వచ్చిన అబ్యర్ధనలలో భాగంగా గురువారం నల్లచెరువుకు చెందిన షేక్ ఫేజురుల్లాకు విద్యానగర్‌లోని ఉయ్యూరు ఫౌండేషన్ ఆఫీస్ నందు ట్రై - సైకిల్ అందచేయటమైనది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాకులు మాట్లాడుతూ పేదల, వికలాంగుల సంక్షేమం కొరకు చంద్ర బాబు చూపిన మార్గంలో తెలుగు దేశం కార్యకర్తలతో కలసి పేదల సంక్షేమం కొరకు తమ వంతు సహాయ సహకారములు అంద్దిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు నాగులు, అప్పారావు మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పేదలు, వికలాంగులు ఉయ్యూరు శ్రీనివాస్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకొవలసిందిగా కోరారు.

## ముస్లింల అభివృద్ధికి మరింత కృషి చేస్తాం : బొజ్జల రిషితా రెడ్డి



శ్రీకాళహస్తి (చైతన్యరథం): ముస్లింల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని, ప్రజలకు స్వేచ్ఛగా బ్రతకాలంటే తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితరెడ్డి పేర్కొన్నారు. శ్రీకాళహస్తిలో అభివృద్ధి జరగాలంటే గోపాలన్న పాలన రావాలని తెలిపారు. గురువారం శ్రీకాళహస్తి పట్టణము 16వ వార్డు నందు క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కంటా రమేష్, వార్డు మాజీ కౌన్సిలర్ బషీర్, యూనిట్ ఇన్‌ఛార్జ్ షఫీ, జిలాని, మస్తాన్, మీర్జ, మీర్జావాలి, ఆరిఫ్, హుసేన్, ముజీప్, చోట, ఖాద్దార్, చాన్ బాషా, కరీం ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమం చేపట్టారు. 2024లో టీడీపీని గెలిపించాలని, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బాబు ష్యూరిటీ పథకాలు పూర్తిగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనలో వైసీపీ విఫలం

- వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం
- కందుకూరులో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టిన ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు (చైతన్యరథం):** గతంలో టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి తప్ప జగన్ ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన ధాఖలాలు లేవని, టీడీపీ చేసిన అభివృద్ధి అన్ని ప్రాంతాల్లో కన్పిస్తుంటే... నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో దుర్మార్గాలు, దౌర్జన్యాలు అన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్నాయని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. గురు వారం కందుకూరు పట్టణం 25వ వార్డు కొత్తకు మ్మరిపాలెంలో చేపట్టిన బాబు ష్యూరిటీ- భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలో ఓవైపు తడుస్తూనే, నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి పార్టీ మినీమేనిఫెస్టో లోని పథకాలను వివరించారు. బురద, వర్షపునీరు, మురుగునీరు కలిసిపోయి అస్తవ్యస్తంగా తయారైన రోడ్లలో తిరుగుతూ, స్థానికుల సాధక బాధలు తెలుసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వేసిన సిమెంటు రోడ్లు, నిర్మించిన కాలువలు తప్ప... ఈ ప్రభుత్వంలో అభివృద్ధి ఏమీలేదని నాగేశ్వరరావుకు స్థానికులు వివరించారు. తమ ఇళ్లకు దగ్గరలో డంపింగ్ యార్డ్ ఉండడం వల్ల కాలుష్యం విపరీతంగా పెరిగిపోయిందని... నిత్యం దుర్వాసన, పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కందుకూరు పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినట్టుగా, మౌలిక వసతులు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం దృష్టి పెట్టలేదని నాగేశ్వరరావు విమర్శించారు. డంపింగ్ యార్డ్ కారణంగా చుట్టుపక్కల ప్రజలందరూ ఇదే సమస్య ఎదుర్కొంటున్నారని, డంపింగ్ యార్డును ఇక్కడనుంచి తరలిస్తున్నామని నాలుగేళ్లుగా అధికారులు చెప్పడంతప్ప, చేతల్లో చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, పట్టణానికి దూరంగా స్థలం కేటాయించి డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి తరలిస్తామని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మీ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే రాష్ట్రంలో, కందుకూరులో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలని గుర్తు చేస్తూ... రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తనను ఆశీర్వదించి, గెలిపించాలని నాగేశ్వరరావు స్థానికులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోడుంటా.. తోడుగా నిలుస్తా!

- రాష్ట్ర అభివృద్ధికి బాబుతో నడుద్దాం
- నియోజకవర్గ అభివృద్ధికి నాది భరోసా
- 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో వర్ల కుమార్ రాజా ప్రకటన
- ఇంటింటికీ వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను వివరించిన కుమార్ రాజా



**పామర్రు (చైతన్యరథం):** ఎన్ని ఆటం కాలు ఎదురైనా, ఎన్నిరకాలుగా అధికార పార్టీ నేతలు ప్రలోభా లకు గురి చేసినా రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నా అని చెప్పే నారా చంద్రబాబునాయుడిని గెలిపి ంచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడి పించుకుందామని పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తోట్లవల్లూరు మండలం గరికపర్రు గ్రామంలో 'బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్‌రెడ్డి పాలనలో జరిగిన దగా, ద్రోహాన్ని వివరిస్తూ కన్నీటి పర్యంతమవుతున్న ప్రజలకు ఓదార్పునిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నాలుగున్నరేళ్ల నరకానికి స్వస్తి చెప్పడం తథ్యం అన్నారు. ధరల బాదుడు, ఛార్జీల మోతలు, పన్నుల వాతలు తప్ప జగన్‌రెడ్డి పాలనలో సాధించింది ఏమీ లేదు. ప్రజలు అవస్థలు పడుతుంటే జగన్‌రెడ్డి మాత్రం తాడేపల్లిలో కాసులు లెక్కేసుకుంటున్నాడు. ప్రజలు నిలువ నీడలేక కష్టాలు పడుతుంటే.. వందల కోట్ల ప్రజల డబ్బుతో విశాఖలో మరో ప్యాలెస్ కట్టుకోవడం జగన్‌రెడ్డి పెత్తందారీ మనస్తత్వానికి నిదర్శనమన్నారు. జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎంతగా ప్రలోభాలకు గురి చేసినా ఈ సారి గద్దె దించి బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్రా వెంకట అప్పారావు, గ్రామ కార్యదర్శి ఇంటూరి రాము, గ్రామ సర్పంచ్ వీరంకి వరహాల గుడపాటి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ప్రచారాన్ని చూసి ఓర్వలేకపోతున్న వైసీపీ నాయకులు

- బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటే వైసీపీ నాయకుల వెన్నులో వణుకు
- మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి



**రాయచోటి (చైతన్యరథం):** బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంటే వైసీపీ నాయకుల వెన్నులో వణుకు పుడుతుందని , తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమాన్ని చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని అప్పుడే భయం పట్టుకుందని మాజీ శాసనసభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. రాయచోటి నియోజకవర్గ పరిధిలోని చిన్నమండెం మండలం పడమటి కోన గ్రామంలో బూత్ నెంబర్ 223,224 లలో ఏర్పాటు చేసిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ప్రారంభించి తదనంతరం ప్రజా వేదిక ఏర్పాటు చేసి ప్రజలతో గ్రామంలో నెలకొన్న సమస్యల మీద ఆరా తీశారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి పనులు మాత్రమే కనపడుతున్నాయని ఈ అరాచక వైసిపి ప్రభుత్వం ఎక్కడా కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు చంద్రబాబు గొప్ప మనసుతో గ్రామస్థాయిలో వీధి వీధికి ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేయించారని కనీసము పాడైపోయిన ఎల్ఈడి బల్బును కూడా రిపేరు చేయించే స్థితిలో ఈ వైసీపీ ప్రభుత్వం లేదని ఆరోపించారు ఈ విషయాలన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు రాబోయే కాలంలో వైసీపీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి గ్రామాల్లో తిరుగుతారని విమర్శించారు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలిసి ఏర్పాటుచేసిన మేనిఫెస్టో ప్రజల్లోకి దూసుకెళుతుందని ఇటువంటి ఉన్నత పథకాలు అమలు చేయడంలో చంద్రబాబుకి తప్ప మారే ఒకరికి సాధ్యం కాదని ఆయన అన్నారు తదనంతరం ఇంటింటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ, వాటి గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో క్లస్కరించాల్సిన నరసింహారెడ్డి , యూనిటీ ఇన్చార్జ్ భాషిత్, వెంకటరమ నాయుడు , రామకృష్ణ నాయుడు, రాయచోటి పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి ,రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, సత్యా రెడ్డి, రెడ్డప్ప, హరిమర్నాథరెడ్డి, చేన్న కృష్ణారెడ్డి బొనమల రాజారెడ్డి, బోనమల చెన్న కృష్ణారెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



పెండ్లి మర్రి మండలం లోని గంగనపల్లి పంచాయతీలో ప్రతి ఇంటికి బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ..సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ మహిళలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డి,జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ వేణు రెడ్డి పాల్గొన్నారు.

### రైతున్నలకు కంటిపై కునుకు లేకుండా చేస్తున్న అకాల వర్షాలను

# చేతికొచ్చిన పంటలను కాపాడాలని మాజీ ఎమ్మెల్యే వర్మ డిమాండ్



**పిఠాపురం (చైతన్యరథం):** అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన పంట ఎక్కడ దక్కకుండా పోతుందనే భయంతో రైతున్నలు ఉన్నారని, తుఫాను పరిస్థితుల కారణంగా రైతులకు కంటిపై కునుకు లేకుండాపోయిందని ప్రభుత్వం వెంటనే రైతులను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎన్.ఎస్.ఎస్ వర్మ డిమాండ్ చేశారు. తుఫాను హెచ్చరిక నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని పంట పొలాలను వర్మ స్వయంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ ఏడాది సరైన వర్షాలు లేని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని, కొన్నిచోట్ల నీటి లభ్యతను బట్టి రైతులు పండించిన పంట చేతికి వచ్చే సమయంలో వాతావరణం సహకరించకపోవడంతో పండిన కొంత పంట సైతం ఎక్కడ దక్కకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వం వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు రక్షణ కోసం పంటను కాపాడుకునేందుకు టార్పిన్ పట్టాలతో పాటు పంటను దాచుకునేందుకు గిడ్డంగులను సిద్ధం చేయాలన్నారు. టీడీపీ హయాంలో పంట చేతికొచ్చే సమయంలో సబ్సిడీ ద్వారా వరికోత మిషన్లు, ట్రాక్టర్లు, డ్రైయర్లు, టార్పిన్ పట్టాలు అందించి రైతులకు అండగా నిలిచిందన్నారు. కానీ నేడు వైసీపీ ప్రభుత్వం రైతుల్ని గాలికొదిలేసిందిన్నారు. ప్రస్తుతం 30 శాతం పంట పొలాల్లోనే ఉందని వెంటనే రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటను రక్షించే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని వర్మ డిమాండ్ చేశారు.

# అధికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పిన జగన్‌రెడ్డి

- గోపాలపురం లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ మహిళా చైతన్య రథయాత్ర

**గోకవరం(చైతన్యరథం) :** జగన్ అధికారంలోకి రాకముందు అమ్మఒడి ఇద్దరు పిల్లలకు ఇస్తానని ఆ తరువాత మాట మార్చి ఒక్కరికే ఇచ్చారని గోకవరం మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ పాలూరి బోసు బాబు అన్నారు. గోకవరం మండలం గోపాలపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జరిగిన మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో గోకవరం మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ పాలూరి బోసు బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహాశక్తి కార్యక్రమం గ్రామంలో మహిళలతో కలసి ఇంటింటికీ తిరుగుతూ మహాశక్తి పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బోస్ మాట్లాడుతూ.. మహిళా సాధికారతలో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడపిల్ల మొదలుకొని 59 ఏండ్లు వచ్చేవరకు నెలకు 1500 రూపాయలు వారి ఖాతాలో జమ చెయ్యడా నికి సంసిద్ధం అవుతుందన్నారు.

జగన్ అధికారంలోకి రాకముందు అమ్మఒడి ఇద్దరు పిల్లలకు ఇస్తానని ఆ తరువాత మాట మార్చి ఒక్కరికి ఇచ్చినట్టు కాకుండా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో ప్రతి ఏటా బిడ్డకు 15000 చొప్పున సదరు తల్లి ఖాతాలోకి వెయ్యడం జరుగుతుందన్నారు. అలాగే మహిళల మరింత భారంగా మారిన గ్యాస్ బండ ఖర్చు తగ్గించడానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా మహిళల ఆర్థిక సామాజిక పురోభివృద్ధికి వారి రక్షణకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందన్నారు. మహిళల్ని మహాశక్తిగా రూపొందించి సమాజ అభివృద్ధికి వారి తోడ్పాటు పూర్తిగా అందేలా చూస్తుందని రాష్ట్రంలో మహిళలపై దాడులు ఆగాలన్న మహిళలు ఆర్థికంగా సామాజికంగా పురోభివృద్ధి సాధించాలన్న తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా రామకృష్ణ, తుట్ట వెంకటపతి, ఓసెట్టి అరవకొండ, కోట సత్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, నకిరెడ్డి సూర్యవతి,గుమ్మల్లఅనంతలక్ష్మి,, రాపాక లక్ష్మి, గెద్దాడ సత్యవేణి, గొల్లపల్లి శ్రీదేవి, చెక్క మరియా, గుండుపల్లి సుజాత, తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మీ, కడారి లక్ష్మి, అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## దళితులపై జరుగుతున్న దాడులు

# అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి

**- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**

**మైలవరం (చైతన్యరథం):** ఎన్టీఆర్ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన సొంగ సంజయ్ వర్మ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును గురువారం గొల్లపూడి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దళితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, దళితులపై జరుగుతున్న దాడులు, అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని దేవినేని వారికి సూచించారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకిచ్చిన హక్కులను కాపాడుకునే విధంగా ప్రభుత్వంపై పోరాటంతో ముందుకెళ్లాలని ఈనెల 27న విజయవాడ బెంజ్ సర్కిల్‌లో తలపెట్టిన సమర శంఖం కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లాల నుంచి పెద్ద ఎత్తున ఎస్సీ సోదరులు తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చిట్టిబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు గురజాల సాంబశివరావు, పద్మశేఖర్, నరేంద్ర ఎస్సీ సెల్ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి మందా మురళీ మోహన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి జయరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి ప్రకాష్, వీసం ప్రభాకర్, బెనర్జీ, ప్రకాశరవు, మాతంగి రమేష్ పెసరమల్లి చిన్నబాబు, దోమకొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తల పట్ల మరోసారి పోలీసుల ఓవరాక్షన్

**- రంగంలోకి దిగిన కోటంరెడ్డి**



**నెల్లూరు (చైతన్యరథం):** టీడీపీ కార్యకర్తలు చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని పోలీసులు అడుగ డుగునా అడ్డుకుంటున్నారు.. లేనిపోని ఆంక్షలు పెట్టి స్టేషన్‌కి తీసుకెళు_న్నారు.. అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న పోలీసులు టీడీపీ నేతలను కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారు.. సిటీ నియోజక వర్గంలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం సిటి ఇంచార్జ్ పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా జరుగుతుంది.. ఈ క్రమంలో టిడిపి నేతలు ప్రచారం చేస్తుండగా.. నవాబ్ పేట పోలీసులు కార్యకర్తను స్టేషన్ తీసుకెళ్లారు.. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి.. నవాబుపేట పోలీస్ స్టేషన్కు చేరుకొని.. పోలీసులతో మాట్లాడారు.ప్రచారం చేస్తున్న తమ కార్యకర్తల జోలికి వస్తే.. చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.. కాకి చొక్కా వేసుకున్న పోలీసులు.. నిష్పక్షపాతంగా డ్యూటీ చేయాలని.. వైసీపీ నేతలు చెప్పినట్లు వింటే.. భవిష్యత్తులో ఇబ్బంది పడాల్సి వస్తుందని హెచ్చరించారు.. అనంతరం స్టేషన్ నుంచి కార్యకర్తలను తీసుకొచ్చారు.. కోటంరెడ్డి వెంట కువ్వారపు బాలాజీ తదితరులు ఉన్నారు.

## మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారంటీ

**ఆదోని (చైతన్యరథం):** ఆదోని మండలం చాగి గ్రామంలో టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు బాబు షూరిటీ -భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో మీనాక్షి నాయుడు అన్న మహిళలతో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందచేసిందన్నారు. వైస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక పథకాలన్నింటిని తీసేసి కక్షసాధింపు చర్యలు చేసి సునాకానందం పొందే పార్టీగ రాష్ట్రంలో మిగలి పోయిందిన్నారు. సూపర్ సిక్స్ పథకాలుగురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, రామస్వామి,రంగస్వామి నాయుడు, బుద్ధారెడ్డి అయ్యప్ప రెడ్డి, రామకృష్ణ, టీడీపీ,మండల అధ్యక్షులు,బసవరాజు, నాగరాజు, చాగి మల్లికార్జున రెడ్డి నాగప్ప, విశ్వనాథ్ గౌడ్,శేఖర్, నర్సప్ప,రఘు, మదిరె, వీరేష్,రాము, గుల్లి, చక్రి,రమేష్ ,నాగరాజ్,భీమ లింగ, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కక్షపూరిత రాజకీయాలకు వ్యవస్థలను వాడుకుంటున్న జగన్ రెడ్డి

**- చంద్రబాబుకు బెయిల్ రావడంపై తాడి గడపలో తెలుగు మహిళల ప్రత్యేక పూజలు**

**- యార్లగడ్డ సుచిత్ర ఆధ్వర్యంలో 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించు కున్న మహిళలు**



**విజయవాడ (చైతన్యరథం):** స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు సాధారణ బెయిల్ మంజూరు కావడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర హర్షం వ్యక్తం చేశారు. గురువారం కార్తిక ఏకాదశి సందర్భంగా విజయవాడ తాడిగడప మున్సిపాలిటి, కెసిపి కాలనీలోని సాయిబాబు మందిరంలో తెలుగు మహిళలు 108 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ సుచిత్ర మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన కేసులో ఎటువంటి ఆధారాలు లేవని హైకోర్టు బెయిల్ మంజూరు చేసిందని, అబద్ధాలు, తప్పుడు సమాచారంతో న్యాయవ్యవస్థలను ఎక్కువ కాలం మేనేజ్ చేయలేరనే విషయాన్ని జగన్ రెడ్డి తెలుసుకుంటే మంచిదన్నారు. అక్రమ కేసులో అరెస్టు జైలు ఉన్న చంద్రబాబు క్షేమంగా ఇంటికి తిరిగి వస్తే బాబా మందిరంలో 108 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుంటామని మొక్కుకున్నామని, కాబట్టే ఈ రోజు మొక్కులు చెల్లించుకోవడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటినుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా అన్యాయంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని, చంద్రబాబుపై అవినీతి కేసు పెట్టి, 53 రోజులు జైల్లో ఉంచి జగన్ సైకో ఆనందం పొందుతున్నారని అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి చంద్రబాబుని, ఒక్క రూపాయి అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, సంక్షేమ పథకాలు ఇచ్చిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు. జగన్ రెడ్డి వ్యక్తిగత కక్షలకు వ్యవస్థలను వాడుకుంటూ వ్యవస్థలను నాశనం చేస్తున్నాడని అన్నారు. స్కిల్ కేసులో 80 రోజులు గడుస్తున్న ఒక్క రూపాయి అవినీతి జరిగినట్లు ఆధారాలు చూపించ లేక, బురదజల్లే కార్యక్రమం జగన్ రెడ్డి చేశాడని అన్నారు. మచ్చలేని చంద్రుడిగా చంద్రబాబు బయటకు వచ్చారని అన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై సైతం వైసీపీ నేతలు వెకిలి చేష్టలు చేస్తున్న వైసీపీ కుక్కలను చూసి రాష్ట్ర ప్రజల అసహ్యించుకుంటున్నారన్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళలు బొప్పన నీరజ, మేడసాని రత్నకుమారి, పల్లెంపాటి విజయలక్ష్మి, చిగురుపాటి మంజువాణి, కళ్యాణి, లక్ష్మీ, బొమ్మిడి అన్నపూర్ణ, సుమ, దండమూడి సాయి సుధా, ప్రవీణ, అరుణ,తెన్నేరు లక్ష్మీ తదితర తెలుగు మహిళలు, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## వరదలకు కారణం ప్రసన్నే దినేష్ రెడ్డి సెల్ఫీ ఛాలెంజ్

**- దామరమడుగు ఎస్కేప్ ఛానల్ మరమ్మత్తు చేయరా**

**- వరద నీరు పోకపోతే దామరమడుగు ముంపు కావడం తప్పదు**

**- కోట్ల రూపాయల ఎఫ్. డి.అర్ నిధులు ప్రసన్న ఇంట్లో చేరాయి కాలువలు చింద్రం అయ్యాయి**

**- నియోజకవర్గ టీడీపీ ఇంచారిపోలంరెడ్డి దినేష్ రెడ్డి**

**కోవూరు (చైతన్యరథం):** దామరమడుగు వరద ముంపు నుండి కాపాడటం కోసం జక్కా వెంకన్న ఆలోచనతో నిర్మాణం కాబడిన ఎస్కేప్ ఛానల్ మరియు సైఫన్ రెండు సంవత్సరాల క్రితం వచ్చిన వరదలకు పూర్తిగా ధ్వంశం అయితే నేటికీ బాగుచేయలేక పోవడం ప్రసన్న కుమార్ రెడ్డి అసర్థతను నిర్లక్ష్యాన్ని తెలియచేస్తుంది అని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు. ఎస్కేప్ ఛానల్ వద్ద ఊడిపోయిన చెక్కలు మరియు కూలిపోయిన గేట్లు పరిశీలించి అక్కడే సేల్ఫీ ఛాలెంజ్ చేశారు. ప్రసన్న ధన దాహానికి ఇసుక మాఫియా తో కలిసి చేసిన అక్రమ ఇసుక రవాణా వలన పెన్నా వరదలు దామరమడుగు గ్రామాన్ని ముంచి వేసాయని వరదల్లో ఎస్కేప్ ఛానల్ గేట్లు పడిపోవడం వలన వరద నీళ్ళు దామరమడుగు గ్రామాన్ని మొత్తం ముంచివేసింది అని కోట్ల రూపాయల అస్తి నష్టం ప్రాణ నష్టం జరిగింది అని అయినా నేటికీ ఈ గేట్లు మరమ్మత్తులకు నోచుకోక పోవడం ప్రసన్న నిర్లక్ష్యాన్ని తెలియచేస్తుంది అని తెలిపారు. సైఫన్ మరియు చెక్కల మరమ్మత్తులు కోసం ఎఫ్.డి.అర్ నిధులు మంజూరు చేసిన ఇంత వరకు పనులు చేయలేకపోవడం ప్రసన్న అసమర్థ పాలనకు నిదర్శనం అని ప్రజల ప్రాణాలు కంటే తన సొంత సంపాదనే ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు.

వరదలు కోరుకునే వ్యక్తి ప్రసన్న అని వరదలు రాకుండా ఉండాలి అని కోరుకునే వ్యక్తులు టిడిపి నాయకులు అని మేము ఎల్లప్పుడూ ప్రజలు కోసం మాత్రమే పనిచేస్తాం అని తెలుపుతూ వెంటనే ఈ ఛానల్ గేట్లు కొత్తవి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



## జగ్గయ్యపేట 18వ వార్డులో బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**- నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** టీడీపీ జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని టీడీపీ జాతీయ కోశాధికారి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో 18 వ వార్డు మార్కండేయ బజార్ లో "బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు.

అందుకే టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పేరుతో ప్రతి ఏటా ఒక్కో విద్యార్థికి రూ.15వేలు చొప్పున, ఆడ బిడ్డనిధి కింద స్త్రీకి రూ.15వేలు చొప్పున, దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వంటి కార్యక్రమాలు చేపట్టడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ,సంగెపు బుజ్జిబాబు,ఇర్రి నరసింహారావు,గొట్టే నాగరాజు,మారేపల్లి శౌరి, రచ్చా శ్రీనివాసరావు, గోంగూర నాగేశ్వరరావు, యాపిల్ శ్రీనివాసరావు, గోశిక శ్రీనివాసరావు, పొట్టాబత్తిన గురునాథం, షేక్ షరీఫ్, షేక్ అక్బర్, చిలక యలమందయ్యా, షేక్ ఖాసిం, మొగిలి శ్రీనివాసరావు, ఎల్లోజి, సర్వేపల్లి శ్రీను, చెరుపల్లి నాగరాజు, ఓర్సు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట అభివృద్ధి మరచిన పాలకులు

**- దైన్యస్థితిలో అన్నమయ్య వరద బాధితులు : ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**- వరద బాధితులను ఆదుకోవాలి : పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట (చైతన్యరథం):** రాజంపేట పార్లమెంటు పరిధిలో పాలకులు ఈప్రాంత అభివృద్ధిని మరిచారని పశ్చిమ రాయలసీమ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం రాజంపేట పట్టణంలోని చమర్తి జగన్ మోహన్ రాజు క్యాంప్ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పార్లమెంటు కేంద్రాలను జిల్లా కేంద్రం చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజంపేటను మాత్రం విస్మరించారన్నారు. మంజూరైన వైద్య కళాశాల మదనపల్లికి తరలిపోవడం వెనుక ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక నాయకుల చేతగానితనం వలనేనని అన్నారు. మానవ తప్పిదం వలన అన్నమయ్య డ్యామ్ తెగి సుమారు 40 మంది జల సమాధి అవడమే కాక, వందల సంఖ్యలో పశు నష్టం,వేలాది ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని.కొందరి మృతదేహాలు వరదలలో కొట్టుకుపోయి సముద్రపాలై నేటికీ మృతదేహాలు ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. ఇంతటి జలవిలయం సంభవించినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వరద ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు అనేక హామీలు గుప్పించి నేటికి రెండేళ్లు పూర్తయినా వరద బాధితులకు పూర్తి సాయం అందించలేకపోయారని విమర్శించారు. 14 మునక గ్రామాలలో పునరావాసం కింద కనీసం ఇంటి కప్పు కూడా నిర్మించలేని దౌర్భాగ్యపు స్థితిలో ప్రభుత్వము ఉందని ఎద్దేవా చేశారు. వరదలలో మృతి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని చెప్పి కేవలం 7 నుంచి 8 మందికి మాత్రమే మంగంపేట మైనింగ్ లో ఉద్యోగం కల్పించారని తెలిపారు. వేల ఎకరాలలో ఇసుక మేట వేస్తే తొలగించకపోగా రైతులు స్వచ్ఛందంగా మేటలు తొలగించుకుందామనుకున్నా ప్రభుత్వం సహకరించ లేదని అన్నారు.గత రెండు దశాబ్దాలలో ఈ ఏడాది అతి తక్కువ వర్షపాతం నమోద యిందని,అన్నమయ్య డ్యాం నిర్మాణం చేపట్టకపోతే ప్రజలు మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గినప్పుడు ఎలాంటి కార్యాచరణ రూపొందించాలన్న ఇంకిత జ్ఞానం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించడంలో ఎంపీ,ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని, పార్టీ అధికారంలోకి రాగానే అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణంతోపాటు వరద బాధితులను ఆదుకుంటామని తెలియజేశారు. సర్వజనాసుపత్రిలో టిడిపి హయాంలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రం ప్రస్తుత ప్రభుత్వంలో తుప్పు పట్టేలా చేసి మూలన పెట్టడంతో ఈ ప్రాంతంలోని వందలాదిమంది కిడ్నీ బాధిత



రోగులు డయాలసిస్ కోసం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్తూ నానా అవస్థలు పడుతున్నారని, వెంటనే డయాలసిస్ కేంద్రాన్ని పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబును చేయని నేరానికి అక్రమ అరెస్టు చేసి వైసిపి నాయకులు రాక్షసానందం పొందు తున్నారని,పోలీసుల అండతో వేలాది మంది కార్యకర్త లపై కేసులు బనాయించి వేధిం పులకు గురి చేస్తున్నా రని దౌర్జన్యాలు, వేధింపులు, కక్షలు, కబ్జాలే ఎజెండా గా పాలన సాగుతోందని అన్నారు.అక్రమ కేసులతో టీడీపీని అణచాలనుకోవడం అమాయక త్వమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వైసీపీ నాయకుల కబ్జా కోరల నుంచి భూములకు విముక్తి కల్పించి రాష్ట్రాభివృద్ధికి వినియోగిస్తామని అన్నారు.

**తక్షణమే వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ : చమర్తి జగన్ మోహన్ రాజు**

రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య డ్యాం వరద బాధితులను ఆదుకొని వారికి తక్షణమే కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు డిమాండ్ చేశారు.త్వరలోనే తెలుగుదేశం పార్టీ వరద బాధితుల ను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పోరాడేందుకు ప్రణాళిక రూపొందించ నున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,రాష్ట్ర బీసీ నాయకులు ఇడిమడకల కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్ రాజు,టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**వచ్చేనెల డిసెంబర్ 13వ తేదీ వరకు**

## నెల్లూరు రూరల్ తెలుగుదేశంలో వరుస చేరికలు

**- వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన ముస్లిం మైనారిటీ నాయకులు మీరామోహిద్దీన్**

**నెల్లూరు (చైతన్యరథం):** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్ కు చెందిన మీరా మొహిద్దీన్ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి, నేడు వారి మిత్ర బృందంతో రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నా మీద ఇష్టంతో, నామీద అభిమానంతో, నాకు అండగా ఉండేందుకు మంచి మనసు చేసుకొని, మీరామోహిద్దీన్ వారి బంధుమిత్రులతో కలసి తెలుగుదేశం పార్టీలో చేరారు.



ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీకి, నాకు అండగా ఉండేందుకు ముందుకు వస్తున్నవారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జీ నెల్లూరు మురళి, టీడీపీ నాయకులు కొల్లి పవన్ కుమార్ రెడ్డి, పెనాక శ్రీనివాసులు రెడ్డి, కటకం చైతన్య, పఠాన్ జాఫర్ ఖాన్, లక్ష్మయ్య, మీరా, నారాయణ రెడ్డి, వనజా రెడ్డి, మోహన్, కోదండం, శ్రీనివాసులు, మూర్తి, రూపక్, కృష్ణా రెడ్డి, శ్రీను, లక్ష్మారెడ్డి, హరి, నరేష్, భాస్కర్, వాసు, కాలేషా ఖాన్, మీరా ఖాన్, రఫీ ఖాన్, అబ్దుల్, మన్సూర్ ఖాన్, తమీమ్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి బాండ్లను పంపిణీ చేస్తున్న కాగిత



**పెడన (చైతన్యరథం):** నియోజవర్గం కృతివెన్ను మండలం చిన్న పాండ్రాక గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు భవిష్యత్తు గ్యారెంటీ ప్రోగ్రాంలో భాగంగా పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఈ కాగిత కృష్ణ ప్రసాద్ ఇంటింటికి వెళ్లి బాండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాగిత మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని కాగిత అన్నారు. చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ప్రకారం అన్ని హామీలను తప్పక నెరవేరుస్తారని హామీ ఇచ్చారుకాగిత.... చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే మహిళలకు ప్రకటించిన మేనిఫెస్టోను తప్పక అమలుపరు స్తారని కాగిత అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాథరబోయిన ఏడుకొండలు, టీడీపీ నాయకులు పడమట మోహన్ రావు , రాజు, ఇర్ఫాన్ ,నాగేశ్వరరావు, మహిళలు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కోరాడ సమక్షంలో 25 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కోరాడ రాజబాబు**



**భీమిలి (చైతన్యరథం):** ఆనందపురం మండలం చందక పంచాయతీ వైసీపీకి చెందిన 25 కు పైగా కుటుంబాలు భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా వేసుకుని పార్టీలోకి రావడం జరిగింది. భీమిలి నియోజకవర్గం పరిధి ఆనందపురం మండలం చందక పంచాయతీకి చెందిన వైసిపి మాజీ సర్పంచ్ రెడ్డి సీతయ్య, సర్పంచ్ అభ్యర్థి దొంతల అప్పలనాయుడు, కోపరేట్ డైరెక్టర్ ఎక్స్ సర్పంచ్ పాలూరి అప్పలస్వామి, ఎక్స్ వార్డ్ మెంబర్ కొండ్రోతు అప్పలనారాయణ, తిమనాన సత్యనారాయణ, అమ్మాజీ రావు, దొంతల శ్రీరామ్, దంతల బంగారు నాయుడు, లోలుగు కృష్ణ , దొంతల జగన్నాథం, బోధ చిన్న సత్యం, బోధ అప్పారావు, కొండ్రోతు శ్రీను, ఆశీలు కొండ్రోతు రాజు, కనితి త్రినాథ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కనకరాజు, బూర్ల పైడ్రాజు, అలాగే 25 కుటుంబాలు తదితర నాయకులు తెలుగుదేశం పార్టీ రూపొందించిన మేనిఫెస్టోకు భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోరాడ రాజబాబు నాయకత్వానికి ఆకర్షితులై పార్టీలోకి వస్తా అన్న విషయం తెలియజేయగా భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పార్టీ కుటుంబంలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ గొట్టిపల్లి ఎంపీటీసీ దొంతల కనకరాజు తదితర మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

## సంపద సృష్టిస్తూ అవినీతి లేని విధంగా పేదలకు అందించడమే టీడీపీ, జనసేన లక్ష్యం

**తుని (చైతన్యరథం):** సంపద సృష్టిస్తూ, సంపదని పేదలకు పారదర్శకంగా అవినీతి లేని విధంగా అందించడమే తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి ప్రధాన లక్ష్యమని తుని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య అన్నారు. తుని పట్టణం 8వ వార్డు రాజీవ్ గృహకల్పలో పట్టణ బీసీ సెల్ సెక్రటరీ శిల్పరశెట్టి జగన్మోహన్ ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తుని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య, కాకినాడ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణన్ , తుని పట్టణ టీడీపీ అధ్యక్షులు యినుగంటి సత్యనారాయణ, నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చోడిశెట్టి గణేష్ పాల్గొన్నారు.

వారు వార్డులో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి మేనిఫెస్టోలో ఉన్న పథకాలు వివరించి కరపత్రాలు ప్రజలకు అందచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో వందలాది వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క పథకాన్ని కూడా అర్హులకు ఇవ్వకుండా మోసం చేశాడన్నారు.తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులందరికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటిని అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని విధాల ముందు తీసుకెళ్తామన్నారు.



కానీ అందుకు విరుద్ధంగా చేశారేతప్ప.. ఒక్కటి కూడా చేసిన పాపాన పోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోల్నాటి శేషగిరిరావు ,తెలుగుదేశం పార్టీ నాయకులు మోతుకూరు వెంకటేష్ ,కాకినాడ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కుక్కడపు బాలాజీ, జనసేన శివ ,తుని నియోజకవర్గ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ దిబ్బ శ్రీను, వాడపల్లి రాము, దంతులూరి శ్రీనివాస్ రాజు,కోడూరి శివ సురేష్ ,రాంబాబు రాజు, కాకినాడ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ వల్లి,పట్టణ టీడీపీ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు కూడా చర్లపల్లి జైలులో డబుల్‌బెడ్ రూం ఇల్లు కట్టిస్తా: రేవంత్

- 10 వేల ఎకరాలు మింగిన కేసీఆర్
- బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదు

సిద్దిపేట:కేసీఆర్ కుటుంబానికే బంగారు తెలంగాణ అయితే.. ప్రజలకు బొందల తెలంగాణగా మారిందని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధిపేట జిల్లా దుబ్బాకలో గురువారం దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ విజయభేరీ సభలో రేవంత్ మాట్లాడుతూ దుబ్బాకకు రావలసిన నిధులు మామ అల్లుళ్ళు సిద్దిపేటకు తరలించుకు పోయారని విమర్శించారు. మూడేండ్లలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట తప్పిన బీజేపీ ఎమ్మెల్యేకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. బీజేపీ రాజకీయ కుమ్ములాటల్లో రఘునందన్ మునిగిపోయారని విమర్శించారు. నేను బక్కోన్ని అని అంటున్నాడు కేసీఆర్.. బక్కోనికి బుక్కెడు బువ్వ, రెండు పెగ్గుల మందు కావాలి. కానీ 10వేల ఎకరాలు మింగినవ్ అని దుయ్యబట్టారు. ఆ పక్క హరీశ్‌రావు, మరో పక్క కేటీఆర్ ఉండి దుబ్బాకను ఎందుకు బంగారు తునుక చేయలేదని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు.

ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500 లేకే గ్యాస్ సిలిండర్, ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయలు,తులం బంగారం, వ్యవసాయానికే కాదు గృహావసరాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా అందజేస్తామన్నారు. కాంగ్రెస్‌వస్తే రైతుబంధు రాదని కేసీఆర్ చెబుతున్నారని... కేసీఆర్ మతిపోయి మాట్లాడుతుండో.. మందేసి మాట్లాడుతుందో తెలియడం లేదని విరుచుకుపడ్డారు. రైతుకే కాదు.. భూమి లేని పేదలకు కూడా రూ.12000 రైతు బంధు ఇస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల విద్యకు రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. పింఛన్ ఈ నెల కేసీఆర్ ఉంటే 2వేలే అని.. వచ్చేనెల కేసీఆర్ సర్కారును బొంద పెడితే రూ.4 వేలు ఇస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్‌కు కూడా చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తానని సెటైర్ విసిరారు.కేసీఆర్‌తో పాటుఆయన కొడుకు, బిడ్డ ఉండడానికి ఖచ్చితంగా ఇలు కట్టిస్తానన్నారు. కేసీఆర్ దోచుకున్న లక్ష కోట్లు కక్కిస్తానని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.



## తెలంగాణలో కుటుంబ పాలన వల్ల ఎలాంటి ప్రగతి లేదు: నడ్డా



నిజామాబాద్: తెలంగాణలో కుటుంబ పాలన వల్ల ఎలాంటి ప్రగతిలేదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. గురువారం నాడు నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో జేపీ నడ్డా మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే తెలంగాణ ముఖచిత్రం మారిపోతుంది. కేసీఆర్ తన కుటుంబాన్ని పైకి తేవడం తప్ప తెలంగాణ సమా జానికి చేసింది ఏమీలేదు. కుటుంబ పాలన వల్ల ఎలాంటి ప్రగతి ఉండదు. తెలంగాణ ప్రగతి వెనుకబడిపోయింది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, యూపీ, పంజాబ్, తమిళ నాడు రాష్ట్రాల్లో కుటుంబ పాలన సాగుతోంది. ఇది కేసీఆర్ కుటుంబంతోనే కాదు దేశంలోని కుటుంబ వారసత్వ పాలకులపై పోరాటం. కేసీఆర్,జగన్మోహన్‌రెడ్డితో పాటు దేశంలోని కుటుంబ పాలనకు అంతం పలకాలి. అత్యధిక సం ఖ్యలో మైనా రిటీలు తెలంగాణలో ఉన్నారు. ధరణి పోర్టల్ కేసీఆర్ ఆక్రమాలకు పోర్టల్‌గా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కి ఏటీ ఎంగా మారింది. దళితబందు లాంటి పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇచ్చారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేసీఆర్ ఊహాలోకంలో కట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిజామాబాద్‌లో పసుపు బోర్డు ప్రకటించారు. దీంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి.. అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని జేపీ నడ్డా పేర్కొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు 36వేల ఈవీఎంలు

- 86 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడి



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లు, తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలకు 60 మంది పరిశీలకులను నియమించినట్లు చెప్పారు. రాష్ట్రంలో 18 నుంచి 19 ఏళ్ల వయస్సు కలిగిన ఓటర్లు 9.9 లక్షల మంది ఉన్నట్లు తెలిపారు. సర్వీసు ఓటర్లు ఇప్పటికే ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కోసం 36 వేల ఈవీఎంలను సిద్ధం చేశామన్నారు. ఈసారి కొత్తగా 51 లక్షల ఓటర్ కార్డులు ప్రింట్ చేసి తపాలా శాఖ ద్వారా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. మూడు కేటగిరీల వారికి ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పించామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 9వేల మంది ఇంటి నుంచి ఓటు వేసినట్లు చెప్పారు. 86శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తయిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 35,635 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరు నియోజకవర్గాల్లో ఐదు వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బందికి పోలింగ్ కేంద్రంలోనే అన్ని ఏర్పాట్లు చేస్తు న్నట్లు వికాస్ రాజ్ వెల్లడించారు. ప్రతి కౌంటింగ్ సెంటర్‌కు ఒక పరిశీలకుడు ఉంటారన్నారు. తెలంగాణలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు.

## తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి: పవన్

సూర్యాపేట: అన్నిరంగాల్లో వెనుకబడిన తెలంగాణలో ధర్మయుద్ధం చేద్దామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. గురువారం నాడు సూర్యాపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జై తెలంగాణ అంటూ పవన్ కళ్యాణ్ ప్రసంగం ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. నిధులు, నియామకాలు, నీళ్లపై తెలంగాణ ఉద్యమం జరిగితే ఫ్లోరోసిస్ సమస్యతో ఇబ్బంది పడ్డ నల్లగొండ జిల్లానే జనసేన పార్టీ ఆవిర్భావానికి స్పూర్తి. తెలంగాణలో బీసీలు రాజ్యాధికారం దిశగా ప్రయత్నం చేయాలి. మోదీ నాయకత్వంలో దేశంలో అందరికీ సమానత్వం అనే నినాదంతో పాలన సాగుతుంది. జనసేన మనస్పూర్తిగా బీజేపీకి మద్దతిస్తుంది.

తెలంగాణాలో అడపడుచుల ఆదృశ్యం ఎక్కువైంది. మహిళలపై ఆగడాలు ఎక్కువయ్యాయి. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి, ఆదిశగా జనసేన కృషి చేస్తోంది. తెలంగాణ యువత పోరాట స్పూర్తితో ఆంధ్రాలో పోరాటం చేస్తున్నాను. జిల్లాలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచిన బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.



### నాది హ్యూమనిజం: పవన్

కొత్తగూడెం: తాను తెలంగాణలో తిరగక పోయినా జనసేన ఉందంటే మీ అభిమానమేనని, తనది హ్యూమనిజమని జనసేన అధినేత పవన్ కల్యాణ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న.. దాశరథి కృష్ణమా చార్యులు తనకు స్పూర్తి అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ, జనసేన తరఫున ఆయన గురువారం కొత్తగూడెం ప్రకాశం గ్రౌండ్స్‌లో జరిగినసభలో మాట్లాడుతూ.. సనాతన ధర్మం, సోషలిజం రెండూ నడప గలిగేది జనసేన అని, బీఆర్ఎస్‌ను ఒక్కమాట అనక పోవడానికి కారణం తాను ఇక్కడ తిరగక పోవడమేనని స్పష్టం చేశారు.

తెలంగాణలో అణగారిన వర్గాలకు జనసేన అండగా ఉంటోందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ నచ్చి ఆయనకు మద్దతుగా ఉన్నానన్నారు. ఎవ్వరు వచ్చినా రాక పోయినా దక్షిణాది నుంచి మోదీకి మద్దతుగా ఉంటానని అన్నారు. తెలంగాణలో బీసీ నేతను ముఖ్యమంత్రి చేయగలిగేది మోదీ మాత్రమేనని, రెండు తెలుగు రాష్ట్రాల్లో నిత్యం ఎన్నికల వాతావరణం అవాంఛనీయమని అన్నారు.

సింగరేణిలో ఉద్యోగాలు రావాలన్నా పేపర్ లీక్స్ లేకుండా ఉండాలంటే బిజేపి రావాలన్నారు. వైఎస్ జల యజ్ఞం దోపిడీ వల్లే తెలంగాణ పోరాటానికి పునాది పడిందన్నారు. కౌలు రైతులను.. రైతులు కాదనడం బాగో లేదన్నారు. ధరణిలో లోపాలున్నాయన్నారు.

## మీరు వంటలు చేస్తే, మేము వడ్డిస్తామన్న చందంగా కాంగ్రెస్ తీరు: కేసీఆర్



మహేశ్వరం: మీరు వంటలు చేసి పెట్టండి.. మేము వడ్డిస్తామన్న చందంగా కాంగ్రెస్ తీరు ఉందని భారాస అధినేత కేసీఆర్ విమర్శించారు. రంగారెడ్డిజిల్లా మహేశ్వరంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నందునే రాష్ట్రంలో సంపద పెరిగిందన్నారు. రాష్ట్ర సంపదను భారాస పెంచితే.. దానిని తుంచడానికి కాంగ్రెస్ మళ్ళీ కుయుక్తులు పన్నుతోంది. మళ్లీ అధికారంలోకి రాగానే అందరి పింఛన్ పెంచుతాం. ఓటు అనే బ్రహ్మాండమైన ఆయుధాన్ని జాగ్రత్తగా ఆలోచించి ఉపయోగించాలి. మీ ఓటు ఐదేళ్ల రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయిస్తుంది. అభ్యర్థిని, వాళ్ల వెనక ఉన్న పార్టీని దృష్టిలో ఉంచుకొని ఓటు వేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. 24గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం. రైతుబంధు పథకాన్ని పుట్టించిందే కేసీఆర్, భారాస ప్రభుత్వం. రైతు బంధు లాంటి పథకాలతో వ్యవసాయదారుల కుటుంబాలు కళకళలాడుతున్నాయి. రైతు బంధు దుబారా అని పీసీసీ మాజీ అధ్యక్షుడు చెబుతున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే రైతు బంధు ఎకరానికి రూ.16వేలు చేస్తాం. రైతులకు 24 గంటల విద్యుత్ వృథా అని పీసీసీ అధ్యక్షుడు చెబుతున్నారు. రైతులకు 3గంటల సరఫరా సరిపోతుందని ఆయన అంటున్నారు. ధరణి పోర్టల్ను తీసుకెళ్లి బంగాళాఖాతంలో వేసి..భూమాత తెస్తామంటున్నారు. కాంగ్రెస్ తెచ్చే ది భూమాత కాదు.. భూమేతఅని కేసీఆర్ ఎద్దేవాచేశారు.ప్రజలకోసం అనునిత్యం పనిచేసే సబితాఇంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపు నిచ్చారు.

**పాలమూరు - రంగారెడ్డి పూర్తి కాగానే వికారాబాదుకు కృష్ణా జలాలు..**

ఈ పదేళ్లలో తెలంగాణలో ఏం మార్పు జరిగిందో ప్రజలు బేరీజు వేసుకోవాలని సీఎం కేసీఆర్ అన్నారు. వికారాబాద్ సభలో మాట్లాడుతూ.. “స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడిచినా.. రావాల్సినంత పరిణతి రాలేదు. ఎన్నికలు రాగానే ఇష్టం వచ్చినట్లు కొందరు నేతలు అబద్ధాలు చెప్తున్నారు. ఎన్నికల్లో అభ్యర్థులతో పాటువారి చరిత్రను కూడా చూడాలి. ప్రజల గురించి ఏ పార్టీ ఆలోచిస్తుందో గమనించి వారికి ఓటు వేయాలి. ధరణి ఉండాలంటే భారాస ఎమ్మెల్యేలనే గెలిపించాలి. ధరణి తీసేస్తే..మళ్లీ లంచాల కాలం వస్తుంది.కృష్ణా నది సమీపంలోని ప్రాంతాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మంచినీళ్లు ఇవ్వలేదు. భారాస ప్రభుత్వం వచ్చాకే... ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పటికే పూర్తయింది. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కాగానే వికారాబాదుకు కృష్ణా జలాలు వస్తాయని కేసీఆర్ వివరించారు.

## పోలీసుల తనిఖీలు... గచ్చిబౌలిలో కారులో పట్టుడిన రూ.5 కోట్లు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు జరిపిన తనిఖీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలో రూ.5 కోట్లు పట్టుబడ్డాయి. ఈనెల 30వ తేదీన తెలంగాణలో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో బొటానికల్ గార్డెన్ నుంచి చిరాగ్ పబ్లిక్ స్కూల్‌వైపు వెళ్తున్న కారును పోలీసులు తనిఖీ చేశారు. ఇందులో రూ.5 కోట్లను గుర్తించారు. ఈ నగదును ఓ వ్యాపారవేత్తదిగా గుర్తించారు. పట్టుబడిన నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు.

# డీప్‌ఫేక్ సృష్టించే వారికి పెనాల్టీ!

## కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**ఢిల్లీ:** దేశంలో అలజడి సృష్టిస్తున్న డీప్‌పేక్ వీడియోల వ్యాప్తి కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో దీనిపై కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకురానున్నట్లు కేంద్ర ఐటీశాఖ మంత్రి ఆశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. డీప్‌ఫేక్ వీడియోలను సృష్టించే వారికి, ఆ వీడియోల వ్యాప్తికి కారణమయ్యే సామాజిక మాధ్యమాలకు భారీ జరిమానా విధించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. డీప్‌ఫేక్ వీడియోల కట్టడిపై చర్చించేందుకు కేంద్రం గురువారం కీలక సమావేశం నిర్వహించింది. సామాజిక మాధ్యమ సంస్థలు, నాస్కామ్, కృత్రిమ మేధపై పనిచేసే నిపుణులతో చర్చించింది. ఈ సమావేశం అనంతరం కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. మన ప్రజాస్వామ్యానికి డీప్‌ఫేక్ సరికొత్త ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని కట్టడి చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "సామాజిక మాధ్యమ సంస్థలతో జరిగిన సమావేశంలో మేం నాలుగు అంశాలపై కీలకంగా చర్చించాం. డీప్‌ఫేక్‌లను గుర్తించడం, వాటి వ్యాప్తిని అరికట్టడం, వాటిని నివేదించడం, అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చలు జరిపాం. రాబోయే కొన్ని వారాల్లో దీనికి సంబంధించి కొత్త నిబంధనలు తీసుకురాబోతున్నాం. ఆ ముసాయిదా రూపకల్పనను నేటి నుంచే ప్రారంభిస్తాం. ఇప్పటికే అమల్లో ఉన్న నిబంధనలను సవరించడమో. లేకపోతే కొత్త చట్టం తీసుకురావడమో చేస్తాం" అని కేంద్రమంత్రి వెల్లడించారు. డిసెంబరు తొలి వారంలో దీనిపై



మరోసారి చర్చిస్తామన్నారు. ఇటీవల సినీతారలు రష్మిక, కాజోల్, కత్రినాకైఫ్, సచిన్ కుమార్తె సారా సహా పలువురు సెలబ్రిటీల డీప్‌ఫేక్ వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. దీంతో టెక్నాలజీ దుర్వినియోగంపై పలువురు ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. అటు ప్రధాని మోదీ కూడా దీనిపై తీవ్రంగా స్పందించారు. డీప్‌ఫేక్‌లు సమస్యాత్మకంగా మారుతున్నాయని అన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఈ నేపథ్యంలోనే చర్యలకు సిద్ధమైన కేంద్రం గురువారం సామాజిక మాధ్యమ సంస్థలతో సమావేశమైంది.

## సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా కన్నుమూత



**తిరువనంతపురం :** సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవి కన్నుమూశారు. కేరళలోని కొల్లాంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఆమె తుదిశ్వాస విడిచారు. గతంలో ఆమె తమిళనాడు గవర్నర్‌గా కూడా పనిచేశారు. ఆమె మృతిపట్ల కేరళ ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ సంతాపం తెలియజేశారు. తొలి మహిళా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఫాతిమా బీవి చరిత్ర సృష్టించారని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జస్టిస్ ఫాతిమా బీవి.. 1927, ఏప్రిల్ 30న కేరళలోని పతనంతిట్టలో జన్మించారు. తండ్రి ప్రోత్సాహంతో ఆమె న్యాయవాద విద్య అభ్యసించారు. 1950లో కేరళ బార్ కౌన్సిల్ పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించిన తొలి మహిళగా రికార్డు నెలకొల్పారు. అనంతరం 1914లో జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 1980లో ఇన్‌కమ్‌ట్యాక్స్ అప్పీలేట్ ట్రెబ్యునల్‌లో జ్యుడిషియల్ సభ్యురాలిగా నియమితులయ్యారు. 1988 నుంచి 1989 వరకు "హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. అనంతరం 1989 అక్టోబరు 8 నుంచి 1992 ఏప్రిల్ ?9 వరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. 1991లో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఆమెను తమిళనాడు గవర్నర్‌గా నియమించారు.

## టీమిండియా ఓటమికి ఇందిరానే కారణం

### - అస్సాం సీఎం హిమంత

**ఢిల్లీ:** ఓవైపు వన్డే వరల్డ్ కప్ ఫైనల్‌లో పరాజయం చవిచూసినందుకు టీమిండియాతో పాటు క్రీడాభిమానులు బాధపడుతుంటే.. మరోవైపు రాజకీయ నాయకులు మాత్రం ఈ ఓటమిని తమ పొలిటికల్ మైలేజ్ కోసం వినియోగించుకుంటున్నారు. భారత్ ఓడిపోవడానికి బీజేపీనే కారణమని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే, కాదు కాంగ్రెస్ వల్లే టీమిండియా ఓటమిపాలైందంటూ బీజేపీ కౌంటర్ ఎటాక్ చేస్తోంది. తాజాగా రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై చేసిన 'పనౌతీ' వ్యాఖ్యలకు కౌంటర్‌గా అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ స్పందించారు. ఈ ఓటమికి ఇండియా గాంధీ పుట్టినరోజుతో లింక్ చేస్తూ.. ఆయన కొత్త రాగం అందుకున్నారు.



బుధవారం సాయంత్రం హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. "వరల్డ్ కప్‌లోని లీగ్ దశలో అన్ని ఆటలు గెలిచాం. కానీ ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోయాం. ఇందుకు కారణాలేంటని ఆరా తీస్తే.. మన భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ ఫైనల్ మ్యాచ్ జరిగినట్టు గుర్తించాను. ఇందిరా గాంధీ జయంతి రోజు వరల్డ్ కప్ ఫైనల్స్ ఆడటం వల్ల, మన దేశం ఓటమి చవిచూసింది" అంటూ చెప్పుకొచ్చారు. ఈ ఓటమి తర్వాత తర్వాత తాను బీసీసీఐని సంప్రదించానని, గాంధీ కుటుంబ సభ్యుల పుట్టినరోజు నాడు టీమిండియాకు సంబంధించి ఎలాంటి మ్యాచ్‌లు నిర్వహించొద్దని కోరానని చెప్పారు. వాళ్ల బర్త్‌డే నాడు టీమిండియా గెలవదని వరల్డ్ కప్ ఫైనల్‌తో తేలిందని దుయ్యబట్టారు.

ఇదిలావుండగా.. ఫిబ్రవరి 19వ తేదీన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కి ప్రధాని మోదీ, అమిత్ షాతో పాటు ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఈ మ్యాచ్‌లో భారత్ ఓడిపోయినప్పటి నుంచి సోషల్ మీడియాలో 'పనౌతీ' (దురదృష్టవంతుడు) అనే పదం ట్రెండ్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే.. ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పటివరకూ టీమిండియా మంచి ప్రదర్శన కనబర్చిందని, కానీ పనౌతీ మోదీ అడుగుపెట్టగానే భారత జట్టు పతనమైందని, ఫలితంగా ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైందని పేర్కొన్నారు. ఇందుకు కౌంటర్‌గానే హిమంత పైవిధంగా స్పందించారు.

## కాశ్మీర్‌లో రెండో రోజు ఎన్‌కౌంటర్..కీలక ఉగ్రవాది హతం

**రాజౌరీ:** జమ్మూ-కశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్ లో నలుగురు సైనికులు వీరమరణం చెందిన విషయం తెలిసిందే. ఇదే ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్‌కు చెందిన ఓ కీలక ఉగ్రవాదీ హతమయ్యాడు. అతడిని క్వారీగా గుర్తించినట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. లష్కరే తోయిబాలో అతడు ఉన్నత స్థాయి ఉగ్రనేత అని, పేలుడు పదార్థాల తయారీలో నిపుణుడని తెలిపాయి. మరోవైపు... ఈ ఎన్‌కౌంటర్ రెండో రోజూ కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. "పాకిస్థాన్‌కు చెందిన క్వారీ.. పాక్- అఫ్గాన్ సరిహద్దుల్లో ఉగ్ర శిక్షణ పొందాడు. లష్కరే తోయిబాలో హై ర్యాంకు కలిగిన నాయకుడు. గత ఏడాది కాలంగా తన బృందంతో కలిసి రాజౌరీ- పూంచ్‌లో ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. డాంగ్రీ, కాండీ దాడుల వెనుక సూత్రధారి అతడే! ఈ ప్రాంతంలో ఉగ్రవాదాన్ని పునరుద్ధరించేందుకు అతడిని పంపారు. అతడు పేలుడు పదార్థాల తయారీతోపాటు గుహల్లో నక్కి ఉగ్రకార్యకలాపాలు నిర్వహించడంలో నిపుణుడు. శిక్షణ పొందిన స్నైపర్ కూడా' అని రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా... రాజౌరీలోని



కాలాకోట్ అడవుల్లో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య బుధవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు కెప్టెన్లు, ఒక హవల్దార్, ఒక జవాను వీరమరణం పొందారు. మరో మేజర్, జవాను గాయపడ్డారు. బాజిమాల్ ప్రాంతంలో నక్కిన ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు సైనిక పోలీసు బలగాలు ఉమ్మడిగా రంగంలోకి దిగడంతో భీకర కాల్పులు జరిగాయి. ఈ క్రమంలోనే నలుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం రాత్రివేళ నిలిచిపోయిన ఈ ఎన్‌కౌంటర్ గురువారం మళ్లీ ప్రారంభమైంది.

## మొయిత్రా ఎఫెక్ట్: పీఏలకు ఎంపీల పాస్‌వర్డ్ యాక్సెస్ బంద్




**ఢిల్లీ:** పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారని , ఓ వ్యాపారవేత్తకు లోక్‌సభ వెబ్‌సైట్ లాగిన్ యాక్సెస్ ఇవ్వడంపైనా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా పై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఈ వ్యవహారంతో లోక్‌సభ నిబంధనల్లో మార్పులు తీసుకువచ్చింది. దాంతో ఇకనుంచి ఎంపీల వ్యక్తిగత సహాయకులు, కార్యదర్శులు... డిజిటల్ సంసద్ పోర్టల్స్, యాప్స్‌ను యాక్సెస్ చేయడానికి వీలు ఉండదు. సభలో ప్రశ్నలకు సమాధానం ఇచ్చేవరకు ఎంపీలు అడిగిన ప్రశ్నల తాలూకూ సమాధానాలు బయటకు రాకూడదని లోక్‌సభ డాక్యుమెంట్ పేర్కొంది. మహువా మొయిత్రా తన అధికారిక ఈమెయిల్స్ పాస్‌వర్డ్‌లను బయట వ్యక్తులకు షేర్ చేయడం నేరపూరితమైనవని ఎథిక్స్ కమిటీ తన నివేదికలో పేర్కొన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

ఈ లాగిన్ వివరాలు ఇచ్చినట్లు మొయిత్రానే స్వయంగా అంగీకరించారు. అయితే తాను పార్లమెంట్‌లో అడగాల్సిన ప్రశ్నలు టైప్ చేయడానికి మాత్రమే ఆ వివరాలు ఇచ్చానని, ఓటీపీ తనకే వస్తుందని తెలిపారు. తాను నిబంధనలకు అనుగుణంగానే వ్యవహరించా నంటూ విమర్శలను తోసిపుచ్చారు. ఇదీ చదవండి: డీప్‌ఫేక్‌లు సృష్టించే వారికి పెనాల్టీ... కేంద్రం కీలక నిర్ణయం ఇదిలా ఉంటే. ఈ మార్పుల నేపథ్యంలో భాజపా ఎంపీ నిషికాంత్ దూబే ట్విటర్ వేదికగా స్పందించారు. "లోక్‌సభ నిబంధనల ప్రకారం... గోప్యత అంటే ఆ సమాచారం ఎంపీకి మాత్రమే పరిమితం కావాలి. ఎంపీ ప్రశ్న అడిగినప్పుడు... పార్లమెంట్ ప్రారంభం కావడానికి గంట ముందే వారికి సమాధానం వస్తుంది. ఈ సమాధానాలు స్టాక్ మార్కెట్, సంస్థలు, జాతీయ భద్రతపై ప్రభావం చూపుతాయి' అంటూ తన ట్వీట్‌లో పేర్కొంటూ మహువాపై విమర్శలు చేశారు.

## అమిత్ షా ప్రయత్నం విఫలం..!


**రాజస్థాన్ :** రాజస్థాన్‌లో రాజకీయం రంజుగా మారింది. ఆ రాష్ట్ర మాజీ సీఎం వసుంధరా రాజేను సీఎం అభ్యర్థిగా బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించకపోవడంతో ఆమె వర్గం ఒక్కింత గుర్రుగా ఉన్నట్లు సమాచారం. దీంతో బీజేపీకి రెబెల్స్ గొడవ తప్పలేదు. ఇక పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండటంతో రెబెల్స్‌ను బుజ్జగించేందుకు ఏకంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రంగంలోకి దిగారు. రాజస్థాన్ మాజీ సీఎం వసుంధరారాజే అనుచరుడు, విధేయుడు అయిన రాజ్‌పాల్ సింగ్ షెకావత్‌ను బీజేపీ అధినాయకత్వం కన్విన్స్ చేయడంలో సక్సెస్ అయినట్లు తెలుస్తోంది. రెబల్‌గా బరిలో దిగాలనే యోచనలో ఉన్న రాజ్‌పాల్ సింగ్ కాస్త మెత్తబడినట్లు కనిపిస్తోంది. అయితే బీజేపీ రెబెల్స్‌గా మరో 25 మంది అభ్యర్థులు కమలం పార్టీ అభ్యర్థులపై పోటీలో ఉన్నారు. అమిత్ షా, గజేంద్ర సింగ్ షెకావత్‌లు వారిని కన్విన్స్ చేసే ప్రయత్నాలు విఫలమయ్యాయి. రెబల్ అభ్యర్థులుగా ఉన్నవారు రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల బరిలోనుంచి తప్పుకుని అధికారికంగా బీఫామ్ అందుకున్న అభ్యర్థులకు మద్దతు ఇవ్వాల్సిందిగా చెప్పే ప్రయత్నాలన్నీ ఫెయిల్ అయినట్లు సమాచారం. కేంద్రహెూంమంత్రి అమిత్ షా స్వయంగా రాజ్‌పాల్‌తో ఫోన్‌లో టచ్‌లోకి రావడంతో రాజ్‌పాల్ రెబెల్‌గా తప్పుకున్నట్లు సమాచారం. ఈయన మాజీ కేంద్రమంత్రి రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న జోత్వారా



నియోజకవర్గం నుంచి రెబల్‌గా బరిలోకి దిగారు. మరో రెబెల్ అభ్యర్థి అశు సింగ్ సుర్పు రాను కన్విన్స్ చేసిన ప్పటికీ తాను మాట విన కుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో నిల్చున్నారు.ఇదిలా ఉంటే రాజస్థాన్‌లో అధికారిక కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎలాగైన విజయం సాధించి ఆ రాష్ట్రాన్ని కైవసం చేసుకునేందుకు కమలం పార్టీ చాలా కష్టపడుతోంది. అయితే వీరికి రెబల్స్ నుంచి ప్రమాదం పొంచి ఉండటంతో తిరిగి కాంగ్రెస్‌కు అది అనుకూలంగా మారే ఛాన్స్ ఉంది. మాజీ ఎమ్మెల్యే యూనస్ ఖాన్ 2013 నుంచి 2018 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన వసుంధరా రాజేకు విధేయుడనే ముద్ర ఉంది.

## తజికిస్తాన్, నేపాల్‌లో భూకంపం

**తజికిస్తాన్‌లో 5.2, నేపాల్‌లో 4.5 తీవ్రత**



తజికిస్తాన్‌లో భూకంపం ఖోరుగ్‌కు ఉత్తరాన 150 కి.మీ (93 మైళ్లు) దూరంలో జరిగింది. ప్రకంపనలు దాదాపు 36 కి.మీ (22 మైళ్ళు) లోతులో సంభవించాయి, మధ్య తజికిస్తాన్, ఈశాన్య ఆఫ్ఘనిస్తాన్, చైనాలోని పశ్చిమ జిన్‌జియాంగ్‌లో కొన్ని ప్రాంతాలలో తేలికపాటి వణుకు సంభవించింది. భూకంపం కారణంగా ఏటువంటి నష్టం లేదని అధికారులు సమగ్ర నష్టాన్ని అంచనా వేయడానికి చాలా గంటలు పట్టవచ్చు, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో. రానున్న రోజుల్లో తేలికపాటి భూకంపాలు వచ్చే అవకాశం ఉంది అని అన్నారు.

నేపాల్‌లో గురువారం తెల్లవారుజామున 4.5 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేపాల్ సిస్మోలాజికల్ సెంటర్ నివేదించింది. భూకంప కేంద్రం హిమాలయ దేశంలోని మక్వాన్పూర్ జిల్లాలోని చిట్లాంగ్‌లో ఉంది. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

## పాకిస్తాన్‌లో 4 ఉగ్రదాడులు

## ఇద్దరు సైనికులతో సహా 9 మంది మృతి

పాకిస్థాన్‌లోని నైరుతి బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ఉగ్రవాద నిరోధక విభాగం (సిటిడి) పోలీసులు గురువారం జరిపిన ఆపరేషన్‌లో 4 ఉగ్రవాదలు, ఇద్దరు జవాన్లు సహా 9 మంది చనిపోయారని సిటిడి ఒక ప్రకటనలో తెలిపింది.

టర్బట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది, అక్కడ ఒక సమ్మేళనంలో ఉగ్రవాదుల ఉనికికి సంబంధించి ఇంటెలిజెన్స్ సూచన మేరకు సిటిడి ఆపరేషన్ ప్రారంభించింది.

రహస్య స్థావరంపై దాడి సమయంలో, ఉగ్రవాదులు చట్టాన్ని అమలు చేసే వారితో కాల్పులు జరిపారు, దీని ఫలితంగా నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారని సిటిడి తెలిపారు. ఉగ్రవాదుల నుండి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## శ్రీలంకలో భారీ వర్షాలు, పిడుగుపాటుతో నలుగురు మృతి

శ్రీలంకలో ప్రతికూల వాతావరణం కారణంగా గురువారం నలుగురు మరణించినట్లు ఆ దేశ విపత్తు నిర్వహణ కేంద్రం (డిఎంసి) తెలిపింది. భూమి జారడం, పిడుగుపాటు వల్లే ఈ మరణాలు సంభవించాయని డీఎంసీ తెలిపింది.

ఇదిలా ఉండగా నదులు పొంగిపొర్లడంతో పలు ప్రాంతాలు నీటమునిగిపోయాయని డీఎంసీ తెలిపింది.

సెంట్రల్, సబరగాముడా, పశ్చిమ, వాయువ్య, ఉత్తర ప్రావిన్స్‌లలో, గాలె, మాతర జిల్లాల్లో పలు చోట్ల వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని వాతావరణ శాఖ గురువారం తెలిపింది. ఉరుములతో కూడిన జల్లుల సమయంలో తాత్కాలికంగా బలమైన గాలులు మరియు మెరుపుల వల్ల కలిగే నష్టాలను తగ్గించడానికి ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఆలస్యం కానున్న బందీల విడుదల..

ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన ఒప్పందం అమలు మరింత ఆలస్యం కానుంది. ప్రస్తుతం గాజాపై దాడులు కొనసాగుతూనే ఉంటాయని ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు. శుక్రవారం తర్వాతే ఒప్పందం అమలవుతుందని తెలిపారు. ఇవాళే ఒప్పందం అమలవుతుందని అందరూ భావిస్తున్ననేపథ్యంలో ఈ విషయంపై ప్రభుత్వం స్పష్టతనిచ్చింది.

అక్టోబర్ 7న ఇజ్రాయెల్పై హమాస్ దాడి చేసిన విషయం తెలిసిందే. వందల మంది ప్రాణాలు బలితీసుకొని 240 మందిని అపహరించి గాజాలో బందీలుగా చేసుకుంది. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ సైన్యం గాజాపై విరుచుకుపడుతోంది. హమాస్ అంతమే లక్ష్యంగా భీకర దాడులు చేస్తోంది. ఈ యుద్ధానికి తాత్కాలిక విరామం ఇవ్వాలని ఖతార్ సహా పలు దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే నాలుగు రోజులపాటు యుద్ధానికి విరామమిచ్చేలా ఇజ్రాయెల్ ప్రభుత్వానికి, హమాస్కు మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం బందీలుగా ఉన్న 50 మందిని హమాస్ విడుదల చేస్తుండగా.. బదులుగా ఇజ్రాయెల్ తమ దేశంలోని జైళ్లలో ఉన్న పాలస్తీనాకు చెందిన 150 మంది ఖైదీలను విడిచిపెట్టడంతోపాటు గాజాకు మానవతా సాయం చేసేందుకు ముందుకొచ్చింది. బుధవారం ఈ




ఒప్పందానికి ఆమోదముద్ర కూడా పడింది. ఒప్పందంలో భాగంగా 50 మంది మహిళలు, చిన్నారులను మాత్రమే హమాస్ విడిచిపెట్టనుంది. ఇటు పాలస్తీనా ఖైదీల్లో మహిళలు, 18 ఏళ్లలోపు ఉన్న కుర్రాళ్లను మాత్రమే ఇజ్రాయెల్ విడుదల చేయనుంది.

# 28న కోర్టు హాజరుకావాలని ఇమ్రాన్‌కు అదేశాలు

జాతీయ రహస్య సమాచారాన్ని లీక్ చేశారన్న ఆరోపణలపై జైలులో ఉన్న పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను నవంబర్ 28న కోర్టులో హాజరుపరచాలని పాక్ కోర్టు ఆదేశించింది. ప్రభుత్వ రహస్యాలను లీక్ చేశారన్న ఆరోపణలపై విచారణ నిమిత్తం జైల్లో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను వచ్చే వారం తమ ముందు హాజరుపరచాలని పాక్ కోర్టు అధికారులను కోరింది. జైల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్, మాజీ విదేశాంగ మంత్రి షా మహమూద్ ఖురేషీలను నవంబర్ 28న కోర్టులో హాజరుపరచాలని రాజధాని ఇస్లామాబాద్‌లో అధికారిక రహస్యాల చట్టం కింద ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు గురువారం తెలిపింది. ఇమ్రాన్ ఖాన్ 2018 నుండి 2022 వరకు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో విదేశీ నాయకులు, ప్రభుత్వాల నుండి అందుకున్న ప్రభుత్వ బహుమతులను అక్రమంగా విక్రయించిన కేసులో ఆగస్టులో జైలు శిక్ష అనుభవించిన తర్వాత ఇమ్రాన్ ఖాన్ బహిరంగంగా కనిపించడం ఇదే మొదటిసారి.


ఇప్పుడు మనం ఈ (కోర్టు) ఆర్డర్ అమలు చేయబడుతుందో లేదో చూడాలి" అని ఖాన్



తరపు న్యాయవాది నయీమ్ పంజుతా గురువారం సోషల్ నెట్‌వర్కింగ్ సైట్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ఏప్రిల్ 2022లో, పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం తర్వాత 71 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్‌ను ప్రధాని పదవి నుంచి తొలగించారు. తన రాజకీయ ప్రత్యర్థులు, శక్తివంతమైన మిలిటరీ సహకారంతో యునైటెడ్ స్టేట్స్ చేసిన కుట్రే ఈ చర్యకు కారణమని ఆయన పేర్కొన్నారు. ఖాన్ పదవీచ్యుతుడైన తర్వాత నిర్వహించిన డజన్ల కొద్దీ సామూహిక ర్యాలీలలో, అతను తన వారసుడు షెహబాజ్ షరీఫ్‌పైనా, తనను తొలగించడానికి కుట్ర పన్నినందుకు సైన్యంపైనా దాడులకు దిగ్గారు. దీంతో పాటు ఆయన పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ పార్టీ సభ్యులు, మద్దతుదారులు పెద్దఎత్తున నిరసనకు దిగారు. ప్రభుత్వం నిరసనలపై విరుచుకుపడింది. ఖాన్ తన పార్టీకి చెందిన ఇతర నాయకులపై డజన్ల కొద్దీ కేసులు పెట్టింది. వీటిలో కొన్ని తీవ్రవాదం, హత్య మరియు రాజద్రోహం వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ లబ్ది కోసం ఖాన్ దౌత్యపరమైన సైఫర్‌ల విషయాలను లీక్ చేశారని పాకిస్థాన్ అధికారులు కూడా ఆరోపించారు. ఇదే కేసులో ఖురేషీని కూడా అరెస్టు చేశారు. ఆగస్టు 5న రాష్ట్ర బహుమతి కేసులో ఇమ్రాన్ ఖాన్‌కు మూడేళ్ల జైలు శిక్ష పడింది. ఆగస్టు 29న కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసినప్పటికీ, ఈ కేసులో విచారణ జైలులో కొనసాగడంతో అతను కస్టడీలోనే ఉన్నాడు. అయితే, మంగళవారం ఇస్లామాబాద్ హైకోర్టు జైలులో అతని విచారణ చట్టవిరుద్ధమని ప్రకటించింది. పాకిస్తాన్ సార్వత్రిక ఎన్నికలకు వెళుతున్నందున ఖాన్‌కు న్యాయపరమైన సమస్యలు పెరుగుతున్నాయి.

# చైనాలో మరో కొత్త వైరస్ కలకలం

చైనాలో మరో కొత్త వైరస్ కలకలం. కోవిడ్ - 19 మహమ్మారి నుండి కోలుకుంటున్న చైనా మరో ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ఎదుర్కొంటోంది. అయితే ఈ సారి పిల్లలలో నిమోనియా లక్షణాలు చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి. చైనా దేశంలో మరో కరోనా లాగా మరో మహమ్మారి న్యుమోనియా మిస్టరీగా మారనుందా? అంటే అవునంటున్నాయి ప్రపంచ ఆరోగ్యసంస్థ నిపుణులు. గతంలో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని బలిగొన్న కొవిడ్ చైనా దేశం నుంచి వ్యాప్తి చెందింది. ఈ సారి పిల్లల్లో శ్వాసకోశ సమస్యలతో చైనా లోని ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. వెంటనే చర్యలు తీసుకోవడానికి డబ్ల్యూహెచ్ఓ చైనా వైద్యుల్ని కోరింది. అక్టోబరు నుంచి ఉత్తర చైనాలో ఇన్‌ఫ్లుఎంజా వంటి అనారోగ్యం వ్యాప్తి చెందినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.



బీజింగ్, లియానింగ్‌లోని ఆసుపత్రుల్లో గత రెండురోజులు నుంచి ఈ కొత్త వ్యాధితో చిన్నారుల కేసులు భారీగా పెరిగాయి. ఈ వ్యాధిబారిన పడిన పిల్లల్లో ఊపిరితిత్తుల్లో వాపు, అధిక జ్వరం లక్షణాలు కన్పిస్తున్నాయి.

చైనాలో కొవిడ్ వ్యాప్తిపై ఆంక్షలను ఎత్తివేయడంతో పిల్లల్లో ఇన్‌ఫ్లుఎంజా వంటి బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు ప్రబలుతున్నాయని చైనా వైద్యాధికారులు చెప్పారు. న్యుమోనియా లక్షణాలతో బీజింగ్, లియనోనింగ్ ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో పిల్లలు ఆసుపత్రుల్లో చేరారు. శిశువులను ప్రభావితం చేసే ఆర్ఎస్‌వీ, మైకోప్లాస్మా న్యుమోనియాతో సహా వ్యాధికారక వ్యాప్తిలో ఇటీవలి పోకడలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. అయితే ఈ లక్షణాలు పిల్లల్లో చాలా వరకు తీవ్రంగా ఉన్నాయని అంటున్నారు చైనా అధికారులు. చైనాతో పాటు అన్ని దేశాలకు జాగ్రత్తలు తీసుకోవల్సిందిగా హెచ్చరికలు జారీ చేసింది. శ్వాసకోశ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే చర్యలను అనుసరించాలని చైనాలోని ప్రజలకు సూచించింది.

# అమెరికా-కెనడా సరిహద్దులో భారీ పేలుడు



అమెరికా-కెనడా సరిహద్దు సమీపంలోని నయాగరా జలపాతం సమీపంలో కారు పేలుడు కారణంగా ఇద్దరు వ్యక్తులు మరణించారు. దీని తర్వాత అమెరికా-కెనడా బోర్డర్ మూసివేయబడింది. పేలుడులో మరణించిన ఇద్దరు వ్యక్తుల గుర్తింపు ఇంకా స్పష్టంగా తెలియరాలేదని అమెరికా మీడియా అధికారులను ఉటంకిస్తూ పేర్కొంది. బుధవారం నయాగరా జలపాతం సమీపంలోని యుఎస్-కెనడా చెప్పాయింట్ వద్ద అకస్మాత్తుగా ఒక కారు నుంచి మంటలు వచ్చి పేలినట్లు అధికారలు సమాచారం. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు.

న్యూయార్క్ గవర్నర్ కాఫీ హొచుల్ న్యూయార్క్ నగరానికి వాయువ్యంగా 400 మైళ్ల (640 కిలోమీటర్లు) చెప్పాయింట్ వద్ద పేలుడులో ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు ధృవీకరించారు. "ఉగ్రవాద" దాడిని సూచించడానికి ఏమీ లేదని అన్నారు. "ఇది ఉగ్రవాద చర్య అని ప్రస్తుతం ఎటువంటి ఆధారాలు లేవు. ఈ విషయం దర్యాప్తు చేయబడుతోంది" అని హొచుల్ ఒక బ్రీఫింగ్లో తెలిపారు.


యునైటెడ్ స్టేట్స్‌ను సందర్శించిన కెనడియన్ మైక్ గున్దర్ ఈ ఘటన గురించి మాట్లాడుతూ పేలిన కారు 100mph కంటే ఎక్కువ వేగంతో సరిహద్దును సమీపిస్తోందని చెప్పారు. ఆ తర్వాత కారు తిరుగుతూ కంచెను ఢీకొట్టి గాలిలోకి వెళ్లిపోయిందని ఆయన తెలిపారు. అందులో కూర్చున్న వ్యక్తి కూడా గాలిలో పైకి లేచాడని పేర్కొన్నారు. ఎక్కడ చూసినా పొగలు అలుముకున్నాయి. "ఈ సంఘటన థాంక్స్ గివింగ్ సెలవుదినం సందర్భంగా జరిగిందన్నారు. మిలియన్ల మంది అమెరికన్లు వీధుల్లోకి, ఆకాశంలో ప్రయాణించే అత్యంత రద్దీ రోజులలో ఒకటి. అమెరికా కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్ ప్రకారం.. రెయిన్‌బో బ్రిడ్జ్ - కెనడా ఇది అత్యంత రద్దీగా ఉండే క్రాసింగ్లలో ఒకటి. అట్లాంటిక్, యునైటెడ్ స్టేట్స్ మధ్య ఇది 16 వాహన లేన్లను కలిగి ఉంటుంది. ఇది సాధారణంగా 24 గంటలు తెరిచి ఉంటుంది.


### రెండు దేశాల సరిహద్దు క్రాసింగ్‌లపై నిషేధం

రాష్ట్ర ఏజెన్సీలు రంగంలో ఉన్నాయని స్థానిక అధికారులు తెలిపారు. ఈ సంఘటన కారణంగా పశ్చిమ న్యూయార్క్‌లోని యునైటెడ్ స్టేట్స్, కెనడా మధ్య నాలుగు అంతర్జాతీయ సరిహద్దు క్రాసింగ్‌లు మూసివేయబడ్డాయి. రెయిన్‌బో బ్రిడ్జ్ కాకుండా, వీటిలో లెవిస్టన్, వర్ల్‌పూల్, పీస్ బ్రిడ్జ్ ఉన్నాయి. తర్వాత రెయిన్‌బో బ్రిడ్జ్ మినహా అన్నీ తెరవబడ్డాయి.

# వరుస కేసులు పెట్టి చంద్రబాబు గారిని ఇబ్బంది పెట్టడమే టార్గెట్

- మద్యం కేసులో తప్పుడు ఆరోపణలు
- ప్రివిలైజ్ ఫీజు రద్దు పై తప్పుడు కేసు
- అసలు ఆ ఫైల్ చంద్రబాబు గారి వద్దకు రాలేదు - ఆయన ఫైల్ చూడనే లేదు - సంతకం చేయనే లేదు





ఎక్సైజ్ విధానంలో సవరణల ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన తర్వాత... తుది ఆమోదం కోసం ఫైలును సంబంధిత మంత్రికి పంపాలని రాసిన అప్పటి రెవెన్యూ స్పెషల్ సీఎస్ అజేయ కల్లం రెడ్డి. దానిపై అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంతకం. ప్రివిలైజ్ ఫీజు రద్దు నిర్ణయం ఫైలును చంద్రబాబు చూడనే లేదనేందుకు ఇదే నిదర్శనం!

- ఎక్సైజ్ పాలసీ సవరణపై నాడు కేబినెట్ తీర్మానం
- అధికారులు, మంత్రి స్థాయిలోనే ఫైలు ఆమోదం
- మంత్రికి పంపితే చాలన్నది అజేయ కల్లం రెడ్డే
- సదరు ఫైలు చంద్రబాబు ముందుకే రాలేదు
- అయినా... స్కామ్ అంటూ ఏ3గా కేసు నమోదు
- 'ఎస్పీవై' బకాయిలపైనా తప్పుడు ఆరోపణలే
- న్యాయశాఖ సూచన ప్రకారమే నాడు నిర్ణయం
- అప్పటి ఫైళ్లను కోర్టుకు సమర్పించిన సీఐడీ

# ఇది జగనాసుర కుట్ర



#FakeLiquorCaseOnCBN